VISION BHARATH REPORTER
విభారె
VIBHARE TELUGU DAILY
విలేఖరులు కావలెను
గత నాలుగు సంవత్సరాల నుండి వెలువడుతున్న "విభారె" తెలుగు దిన పత్రికకు కర్నూలు జిల్లాలోని అన్ని మండలాల వారీగా అనుభవజ్ఞులైన రిపోర్టర్లు కావలెను.
ఆసక్తిగలవారు వెంటనే సంప్రదించగలరు.
ఆవుల విజయభాస్కర్ రెడ్డి
ఎడిటర్ అండ్ పబ్లిషర్.
MOBILE:
9494498787,9440232308.

# విభారె
తెలుగు దినపత్రిక
VIBHARE TELUGU DAILY

ఆవుల పుల్లారెడ్డి సేవా సమితి
రి.నెం. 119/2015
ఆళ్ళగడ్డ, కర్నూలు జిల్లా
ఉచిత కళ్యాణ మండపం
స్వయం ఉపాధి శిక్షణ
ఉచిత రక్తదానము
ఉచిత న్యాయ సలహాలు
ఉచిత కంప్యూటర్ శిక్షణ
సంప్రదించవలసిన చిరునామా
ఆవుల విజయభాస్కర రెడ్డి
ఆళ్లగడ్డ
9440232308,9494498787

PUBLISHED FROM KURNOOL  ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి  మంగళవారం 27-06-2023  సంపుటి : 04  సంచిక : 261  పేజీలు : 8  వెల : రూ 3-00

## ప్రశాంతంగా పది ఇంటర్ పరీక్షలు

నంద్యాల మా ప్రతినిధి జూన్ 26 విభారె న్యూస్ :- పదవతరగతి మరియు ఇంటర్ పబ్లిక్ పరీక్షల భాగంగా సోమవారం నంద్యాల జిల్లా నందు ప్రశాంతంగా ఎలాంటి ఆవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్ల మధ్య పరీక్షలు సజావుగా నిర్వహించబడినవి అని విద్యాశాఖాధికారి తెలిపారు . నంద్యాల జిల్లాలో ఓపెన్ స్కూల్ పదవతరగతి 3 పరీక్షా కేంద్రాలలో 273 మంది విద్యార్థులకు గాను 246 విద్యార్థులు (90 శాతం ) మరియు ఓపెన్ స్కూల్ ఇంటర్ 3 పరీక్షా కేంద్రాలలో 266 మంది విద్యార్థులకు గాను 234 విద్యార్థులు (88శాతం ) హాజరుకావటం జరిగినదని . 27 మంది పదవతరగతి విద్యార్థులు, 32 మంది ఇంటర్ విద్యార్థులు గైర్హాజరు కావడం జరిగినదని . ఫ్లయింగ్ స్క్వాడ్లు 6 పరీక్ష కేంద్రాలను సందర్శించడం జరిగిందని అన్నారు .

## జిల్లాలో 399 యువ న్యాయవాదులకు 79.80.000- ఆర్థిక సహాయం



నంద్యాల మా ప్రతినిధి జూన్ 26 విభారె న్యూస్ :- కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో నంద్యాల జిల్లాలోని 399 యువ న్యాయవాదులకు నెలకు రు. 5 వేల చొప్పున 79,80,000 రూపాయల ఆర్థిక సహాయాన్ని పంపిణీ చేసిన ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి , జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్ , మైనారిటీ సంక్షేమ ప్రభుత్వ సలహాదారు హబీబుల్లా. కార్యక్రమంలో పాల్గొన్నారు , జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓ సుబ్బారెడ్డి, జిల్లా బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ యం. విజయ శేఖర్ రెడ్డి, వైఎస్సార్సీపీ జిల్లా లీగల్ సెల్ ప్రెసిడెంట్ కె. రామసుబ్బయ్య, జూనియర్ అడ్వకేట్ లు తదితరులున్నారు.

## పోలీసు స్పందనకు 110 ఫిర్యాదులు

జిల్లా ఎస్పీ. శ్రీ కె.రఘువీర్ రెడ్డి



నంద్యాల మా ప్రతినిధి జూన్ 26 విభారె న్యూస్ :-నంద్యాల జిల్లా బొమ్మల సత్రం వద్ద గల జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమంలో ఫిర్యాదిదారుల నుంచి నంద్యాల జిల్లా ఎస్పీ శ్రీ కె.రఘువీర్ రెడ్డి 110 ఫిర్యాదులను స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుండీ విచ్చేసిన ఫిర్యాదిదారుల సమస్యలను జిల్లా ఎస్పీ గారు అడిగి తెలుసుకుని సంబంధిత అధికారులతో స్వయంగా ఫోన్ లో మాట్లాడి చట్టపరిధిలో ఫిర్యాదిదారుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు .చట్ట పరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని ,స్పందన ఫిర్యాదులను మళ్ళీ పునరావృతం కాకుండా చూడాలని ,స్పందన పిర్యదుల పట్ల నిర్లక్ష్యం గా వ్యవహరించరాదని సంబంధిత పోలీసు అధికారులతో ఫోన్ లో మాట్లాడి పరిష్కారం చూపాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ గారితో పాటు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ జి.వెంకటరాముడు , స్పెషల్ బ్రాంచ్ డిఎస్పి సంతోష్ , సీఐ దస్తగిరి బాబు పాల్గొన్నారు.

## కంస మామ వాల్ పోస్టర్ విడుదల.

ఎమ్మిగనూరు జూన్ 26 విభారె న్యూస్.విద్యా వ్యవస్థను సర్వ నాశనం చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అసమర్థ,అనాలోచిత నిర్ణయాల వల్ల యువత ఆంధ్ర ప్రదేశ్ విద్యార్థులందరూ తమ విద్యను కొనసాగించలేక తమ ఫీజులు కట్టుకోలేక ఎన్నో ఇబ్బందులు ఎదురుకుంటూ,మధ్యలో విద్య కు దూరం అవుతున్నారని నందవరం మండల టీడీపీ యువ నాయకులు దేశాయ్ నెట్వర్క్ అధినేత గురురాజా దేశాయ్, ఖాసీం వలి, నాగరాజు గౌడ్ లు పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వర రెడ్డి ఆదేశాల మేరకు పార్టీ కార్యాలయంలో ఫీజు ఎక్కడ కంసమామ అనే వాల్ పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా గురు రాజ్ దేశాయ్ మాట్లాడుతు పెండింగ్ లో ఉన్న విద్యా దీవెన,వసతి దీవెన బకాయిలు వెంటనే చెల్లించాలనీ,అమ్మ ఒడి ద్వారా అర్హులైన ప్రతి ఒక్క విద్యార్థికీ అందించాలని,అలాగే,హాస్టల్ లో వసతులు సొంత భవనాలు మేస్ అండ్ కాస్మెటిక్ చార్జెస్ ను వెంటనే ఇవ్వాలనీ వారు డిమాండ్ చేశారు. సంక్షేమ పతకాల పేరిట సీఎం జగన్మోహన్ రెడ్డి అప్పులు తీసుకొస్తున్నారని, దాదాపు ఇప్పటి వరకు 8 లక్షల కోట్లు అప్పు చేసిన ఘనత వైసీపీ ప్రభుత్వానికే దక్కుంది.

# మోడీకి ఘన స్వాగతం....

న్యూఢిల్లీ, జూన్ 26, (న్యూస్ పల్స్)ఆరు రోజుల అమెరికా, ఈజిప్టు పర్యటన అనంతరం ప్రధాని నరేంద్ర మోదీ భారత్‌కు చేరుకున్నారు. పర్యటనలో భాగంగా పలు కీలక ఒప్పందాలపై సంతకాలు జరిగాయి. ఢిల్లీ విమానాశ్రయంలో ఆయనకు కేంద్ర విదేశాంగ శాఖ సహాయ మంత్రి మీనాకాశీ లేఖి, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా స్వాగతం పలికారు. ఢిల్లీకి చెందిన బీజేపీ నేతలు, పార్టీ ఎంపీలు హర్ష వర్ధన్, హన్స్ రాజ్ హన్స్, గౌతమ్ గంభీర్ కూడా ప్రధానికి స్వాగతం పలికేందుకు వచ్చారు. ప్రధాని మోదీ వచ్చీ రాగానే.. దేశంలో ఏం జరుగుతోందంటూ జేపీ నడ్డాను ప్రశ్నించినట్లు అక్కడకు వెళ్లిన పార్టీ నాయకులు తెలిపారు. "దేశంలో ఏం జరుగుతోందని ప్రధాని మోదీ జేపీ నడ్డాను అడిగారు. దీనిపై స్పందించిన నడ్డా.. తొమ్మిదేళ్ల బీజేపీ పాలనలో సాధించిన అభివృద్ధి గురించి వివరిస్తూ నేతలంతా ప్రజలకు దగ్గర అవుతున్నారని చెప్పారు. అలాగే ప్రధాని మోదీ పాలనలో ప్రజలు చాలా సంతోషంగా ఉన్నారని జేపీ నడ్డా వివరించారు."
- బీజేపీ ఎంపీ మనోజ్ తివారీమరో బీజేపీ ఎంపీ పర్వేశ్ వర్మ మాట్లాడుతూ.. పార్టీ ప్రజావాణి కార్యక్రమం ఎలా కొనసాగుతోందని ప్రధాని మోదీ అడిగారని.. అందుకు తాము సమాధానాలు కూడా చెప్పామని వివరించారు.ప్రధాని నరేంద్ర మోదీ జూన్ 20వ తేదీన అమెరికా పర్యటనకు బయలుదేరి.. న్యూయార్క్‌లో జూన్ 21వ తేదీన 9వ అంతర్జాతీయ యోగా



దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. యూఎన్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆ తర్వాత అమెరికా అధ్యక్షుడు జో బిడెన్.. వైట్ హౌస్ వద్ద ఘన స్వాగతం పలికారు. ఈ ఇద్దరు దేశాధినేతలు గురువారం రోజు చారిత్రాత్మక శిఖరాగ్ర సమావేశాన్ని నిర్వహించారు. ఆ తర్వాత కాంగ్రెస్‌ను ఉద్దేశించి ప్రధాని మోదీ ప్రసంగించారు. అనంతరం అమెరికా అధ్యక్షుడు.. గౌరవార్థం జో బిడెన్ వైట్ హౌస్‌లో డిన్నర్‌ను ఏర్పాటు చేశారు. ఈక్రమంలోనే అమెరికా అధ్యక్షుడు జో బైడెన్‌తో కలిసి డిన్నర్ చేశారు. అమెరికా ఫస్ట్ లేడీ జిల్ బైడెన్ కూడా మోదీకి ఆతిథ్యం ఇచ్చారు. దాదాపు 400 మంది అతిథులు ఈ విందులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బైడెన్, మోదీ చాలా జోవియల్‌గా కనిపించారు. మోదీపై బైడెన్ ఓ జోక్ వేశారు. అది విని ప్రధాని మోదీ పగలబడి నవ్వారు. ఆల్కహాల్ తీసుకోకుండానే మోదీ డిన్నర్ ముగించేశారంటూ బైడెన్ అన్న మాటకు మోదీ గట్టిగా నవ్వారు. అంతే కాదు. తమ ఇద్దరికీ ఈ అలవాటు లేదని చెప్పారు. వీరిద్దరి భేటీలో రక్షణ, అంతరిక్షం, వాణిజ్యం వంటి కీలక రంగాల్లో సహకారం కోసం ఒప్పందాలు చేసుకున్నారు. అమెరికా పర్యటన ముగించుకుని శనివారం కైరో చేరుకున్న ప్రధాని మోదీకి విమానాశ్రయంలో ఈజిప్టు ప్రధాని మోస్తఫా మడ్ బౌలీ స్వాగతం పలికారు.

# మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి.

- జిల్లా ఎస్పీ జి.కృష్ణకాంత్.





కర్నూలు జూన్ 26 విభారె న్యూస్.నేడు అంతర్జాతీయ మాదకద్రవ్యాల నివారణ దినోత్సవం.జిల్లాలోని పలు ప్రాంతాల్లో యాంటీ డ్రగ్స్ డే పై అవగాహన సదస్సులు, ర్యాలీలు.మాదక ద్రవ్యాలను తీసుకోవడం వల్ల కలిగే నష్టాలను యువతకు వివరిస్తున్న పోలీసులు.యువత మంచి భవిష్యత్తును ఏర్పాటు చేసుకోవాలని పిలుపునిచ్చిన జిల్లా ఎస్పీ.సోమవారం అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం ను పురస్కరించుకుని జిల్లా ఎస్పీ జి.కృష్ణకాంత్ ఐపియస్ ఆదేశాల మేరకు జిల్లా పోలీసులు పలు ప్రాంతాల్లో విస్తృతంగా అవగాహన సదస్సులు, ర్యాలీలు నిర్వహించారు.జిల్లా వ్యాప్తంగా ఇప్పటివరకు 74 కళాశాలల వద్ద హోర్డింగ్స్, పోస్టర్స్ ఏర్పాటు చేశారు. 20 కళాశాలలో అవగాహన సదస్సులు నిర్వహించారు. ఆదోని, ఎమ్మిగనూరు, కర్నూలు,కోడుమూరు, పత్తికొండ, ఆలూరు, కోసిగిలలో 7 ర్యాలీలు నిర్వహించారు.భారత ప్రభుత్వం నషా ముక్తి భారత్, ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం మాదక ద్రవ్య రహిత ఆంధ్రప్రదేశ్ అభియాన్ లో భాగంగా ప్రభుత్వం నందు ఈ మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ తీసుకోవాలని యువతకు,ప్రజలకు పిలుపుని ఇచ్చింది.ఈ సంధర్భంగా సెబ్ అడిషనల్ ఎస్పీ కృష్ణ కాంత్ పటేల్ ఐపియస్ కే.వి. సుబ్బా రెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో యాంటీ డ్రగ్ డే పై అవగాహన సదస్సు నిర్వహించి విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు.మత్తు పదార్థాలు సరఫరా చేసే వారి పై ,వినియోగించే వారి పై నిఘా ఉంచి పలువురి పై పోలీసు,సెబ్ అధికారులు కేసులు నమోదు చేశారు.యువత, ప్రజలలో కూడా ఈ మత్తు పదార్థాల (గంజాయి, గుట్కా,ఖైనీ,నల్ల మందు, బ్రౌన్ షుగర్,హెరాయిన్) వల్ల జరుగు నష్టాల గురించి జిల్లాలోని ప్రముఖ కూడళ్ళలో,కళాశాలలో హోర్డింగ్స్, ఫ్లెక్సీలు, అవగాహన సదస్సులను ఏర్పాటు జరిగింది.జిల్లాలో "యంటి డ్రగ్ కమిటీ " లు ఏర్పాటు చేయడం జరిగింది.ఇతర శాఖల సమన్వయంతో 20 కో-ఆర్డినేషన్ కమిటిలు ఏర్పాటు చేయడం జరిగింది.ప్రతి కళాశాల యాజమాన్యం,బోధకులు మరియు విద్యార్థులలో "బాధ్యత" "జవాబుదారీతనం" తీసుకురావడం జరిగింది.గంజాయి,ఇతర మత్తు పదార్థాల వలన వచ్చే ఆరోగ్య సమస్యల పై ప్రజలలో యువత లో పూర్తి అవగాహన కల్పించారు. మాదక ద్రవ్యాలు విక్రయించి సొమ్ము చేసుకుందామని ఎవరైనా అమాయక ప్రజలు, యువకులు,విద్యార్థుల జీవితాలను ప్రక్క దోవ పట్టించాలని చూస్తే కఠిన చర్యలు ఉంటాయని ఎస్పీ హెచ్చరించారు.జిల్లాలో ఎవరైనా గంజాయి మరియు మాదకద్రవ్యాలు ఉన్నట్లు ఖచ్చితమైన సమాచారం తెలిస్తే వెంటనే స్థానిక పోలీసులకు లేదా టోల్ ఫ్రీ నెంబర్ 14500 నెంబర్ కు కాల్ చేసి సమాచారం ఇచ్చినా వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు.చెక్ పోస్టు ల వద్ద నిత్యం ముమ్మర తనిఖీలు నిర్వహిస్తున్నారు.అక్రమ రవాణా అడ్డుకోవడంతో పాటు,హైవే లపై పోలీసులు గస్తీ ముమ్మరం చేస్తున్నారు. బస్సు స్టాండ్, ఇతర ముఖ్య ప్రాంతాల వద్ద అనుమానిత వ్యక్తులను తనిఖీలు చేయడం జరుగుతుంది.ఈ మత్తు పదార్థాలకు అలవాటు పడిన వారికి జిల్లా కేంద్రం లో, వివిధ ప్రదేశాలలో డి యడిక్షన్, రీ హాబిలిటేషన్ సెంటర్ నిర్వహించుచున్నారు. జిల్లాలో గంజాయి కలిగి, వాడిన,రవాణా చేసిన కేసులు నమోదు చేయడంతో పాటు పలు మార్లు పాల్పడి మార్పు చేస్తునట్లు అయితే పి.డి. యాక్టులు నమోదు చేయడం జరుగుతుంది. యువత భవిష్యత్ ను మంచిగా మార్చుకోవాలని, భవిత పై ఖచ్చితమైన అవగాహన ఉండాలని జిల్లా ఎస్పీ సూచించారు.

## ఆగష్టులో మహిళా సమాఖ్య 15వ రాష్ట్ర మహాసభలు

10వేల మందితో భారీ ప్రదర్శన

ఆంధ్ర ప్రదేశ్ మహిళా సమాఖ్య రాష్ట్రప్రధానకార్యదర్శి దుర్గా భవాని




నంద్యాల మా ప్రతినిధి జూన్ 26 విభారె న్యూస్ :-ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య 15వ రాష్ట్ర మహాసభలు ఆగష్టు మాసంలో నంద్యాలలో నిర్వహించడం జరుగుతుందని, వీటిని జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి దుర్గా భవాని పిలుపునిచ్చారు. 10వేల మంది మహిళలతో భారీ ప్రదర్శన ఉంటుందన్నారు. నంద్యాల పట్టణం సీపీఐ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన విలేఖరుల సమావేశంలో మహిళా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షురాలు జయలక్ష్మి,జిల్లా ప్రధాన కార్యదర్శి సుగుణమ్మ, అధ్యక్షురాలు నారాయణమ్మ,పట్టణ కార్యదర్శి లక్ష్మిదేవిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుర్గాభవాని మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య 1939లో ఏర్పడిందని, దాదాపు లక్ష మంది సభ్యులతో, 600మంది క్రియాశీలక సభ్యులున్నట్లు ఆమె తెలిపారు. ఆగస్టు మాసంలో మొదటి రోజు ప్రదర్శన,3రోజుల పాటు సమావేశాలు ఉంటాయన్నారు. మహిళా సమాఖ్య పార్టీలకతీతంగా పనిచేస్తుందన్నారు. మహిళలకు విద్యా ఉపాధి, సమాన అవకాశాలు కావాలని పోరాడిన సంఘం, అలాగే హిందూ వారసత్వ చట్టం, లైంగిక వేధింపుల నిరోధక చట్టం, గృహహింస చట్టం, వరకట్న నిషేధ చట్టం, ఉపాధి హామీ పథకం, సమాచార హక్కు చట్టం, మహిళలకు కనీస సదుపాయాల కల్పన, క్రష్ సెంటర్ల ఏర్పాటు, మహిళలకు ప్రసూతి సెలవులు, సంఘటిత, అసంఘటిత రంగాల్లో మహిళలకు వసతులు, బాలికల విద్యను ప్రోత్సహించడం,బాలికలకు నిర్బంధ విద్య, మహిళలకు సమాన పనికి సమాన వేతనం, తదితర పోరాటాలు చేసి సాధించుకున్న ఘనత ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్యదన్నారు. ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య రాష్ట్ర మహాసభలను విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆమె కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా గ్యాస్ సిలిండర్ ను 500 రూపాయలకే నిరసనలు చేయడం జరిగిందన్నారు. మహిళా సంక్షేమం, సాధికారికత ధ్యేయంగా రాష్ట్ర మహాసభలు ఉంటాయని, భవిష్యత్తులో మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో స్వయం ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించేలా ఫాస్ట్ ట్రాక్ కోర్టులు వేగవంతంగా చర్యలు తీసుకునేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాలపై ఒత్తిడి తెస్తామన్నారు. పురుషులతో పాటు మహిళలకు సమానంగా ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఆమె డిమాండ్ చేశారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టాలి



ఎమ్మిగనూరు టౌన్ జూన్ 26 విభారె న్యూస్ ఎమ్మిగనూరు పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యాసభ్యసిస్తున్న విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టాలని రాయలసీమ విద్యార్థి పోరాట సమితి రాష్ట్ర సహాయ కార్యదర్శి నల్లా రెడ్డి యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక మాచాని సోమప్ప పాఠశాలను సందర్శించి మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలించారు. అనంతరం విద్యార్థుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులకు సన్న బియ్యంతో వంట చేస్తున్నారని, అదేవిధంగా మన రాష్ట్రంలో కూడా



సన్నబియ్యం పాఠశాలకు పంపిణీ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్విపిఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

మంగళవారం 27-06-2023

## డాలర్ తో దిగొస్తున్న బంగారం

భారత్‌లో బంగారానికి మంచి డిమాండ్ ఉంటుంది. అయితే, ప్రస్తుతం ఆషాఢ మాసం కొనసాగుతున్న క్రమంలో శుభ ముహూర్తాలు ఉండవు. పెళ్లిళ్లు ఉండనందున బంగారానికి కాస్త డిమాండ్ తక్కువగా ఉంటుంది. వెండి సైతం కొనుగోలు చేసేందుకు ఎక్కువగా మొగ్గు చూపరు. దీంతో ఈ ఆషాఢ మాసంలో ధరలు దిగివస్తుంటాయి. అయితే, ఈసారి అంతర్జాతీయ పరిణామాలు సైతం ధరలు దిగివచ్చేందుకు కారణమవుతున్నాయి. అమెరికా పెడరల్ రిజర్వ్ మరోసారి వడ్డీ రేట్ల పెంపు సూచనలు ఇవ్వడంతో డాలర్ పుంజుకుంటోంది. దీంతో బంగారం వంటి విలువైన ఖనిజాల ధరలు పడిపోతున్నాయి. దానికి తోడు ఇతర పెద్ద ఆర్థిక వ్యవస్థలు గల దేశాల కేంద్ర బ్యాంకులు సైతం కీలక పాలసీ రేట్లను పెంచుతుండడం ధరలు మరింత పడిపోయేలా చేస్తోంది. బంగారంపై సెంటిమెంట్‌ను తగ్గించడం కొనసాగిస్తున్నాయి. జూలో ఈ వారం విడుదలైన ఊహించిన దానికంటే ఎక్కువ ద్రవ్యోల్బణం డేటా ఫెడరల్ రిజర్వ్ ద్వారా దూకుడు రేటు పెంపు అంచనాలకు దారితీసిందిఫెడ్ తన పాలసీ సమీక్ష కోసం వచ్చే వారం సమావేశం కానుంది . ద్రవ్యోల్బణం సంఖ్యలు మరియు బలమైన జూ డాలర్ పసుపు మెటల్ యొక్క అవకాశాలను సమీప-కాలానికి అస్పష్టంగా చేసింది.ద్రవ్యోల్బణం బంగారం ధరల క్రింద పెద్ద మంటలను వెలిగించే ఒక ముఖ్యమైన అంశం. నిపుణులను విశ్వసిస్తే, ద్రవ్యోల్బణం తాత్కాలికంగా కనిపించడం లేదు మరియు ఇక్కడే ఉండేందుకు చాలా వరకు ఉంది.దిగజారిన పథాన్ని కొనసాగిస్తూ, బంగారం ధరలు ఈరోజు మరోసారి పడిపోయాయి మరియు ఆరు నెలల కనిష్టానికి చేరాయి. తాజా కాంట్రాక్ట్ కోసం గోల్డ్ ఫ్యూచర్స్ రూ. 49,200- స్థాయిలకు పడిపోయింది.వెండి ధరలు కూడా అదే బాట పట్టాయి. ఓఅచీలో సిల్వర్ యొక్క తాజా ఒప్పందం 0.3% తగ్గి రూ.56,200 స్థాయిలకు చేరుకుంది.భారత షేర్ మార్కెట్ పడిపోతున్న సమయంలో మరియు ద్రవ్యోల్బణ ఆందోళనలు ఉన్న సమయంలో, బంగారం బాగా రాణిస్తుందని ఆశించవచ్చు.అన్నింటికంటే, మార్కెట్ క్రాష్‌లకు వ్యతిరేకంగా బంగారం అద్భుతమైన రక్షణగా చరిత్రను కలిగి ఉంది బంగారం కోసం మీరు మాక్రో టెయిల్‌విండ్‌ల సమూహంపై స్వారీ చేసే ప్రయోజనం కూడా ఉంది.మొత్తం మీద, బంగారంలో పెట్టుబడి పెట్టడం అనేది 'తలలు మీరు గెలుస్తారు, మీరు ఎక్కువగా కోల్పోరు' అనే దృష్టాంతంగా ఉండాలి.ఇటీవలి అస్థిరత ఇన్వెస్టర్లను ఆందోళనకు గురి చేసింది. బంగారం కంటే వెండి ధరలు చాలా అస్థిరంగా ఉన్నాయి.గత ఒక సంవత్సరంలో బంగారం పనితీరును చూపే దిగువ చార్ట్‌ను నిశితంగా పరిశీలించండి.ఈ క్రమంలో బంగారం, వెండి రేట్లు కుప్పకూలుతున్నాయి.అంతర్జాతీయ మార్కెట్లో చూసుకుంటే అమెరికా డాలర్ పుంజుకుంటుండడంతో గోల్డ్, సిల్వర్ రేట్లు పడిపోతున్నాయి. ప్రస్తుతం స్పాట్ గోల్డ్ రేటు ఔన్సుకు 1927 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. ఇక స్పాట్ సిల్వర్ రేటు ఒక ఔన్సుకు 22.58 డాలర్ల వద్ద కొనసాగుతోంది. ఇండియన్ కరెన్సీ రూపాయి మారకం విలువ గ్లోబల్ మార్కెట్ చూసకుంటే ఇవాళ రూ.81.985 మార్క్ వద్ద ట్రేడవుతోంది.దేశీయంగా వెండి ధరలు భారీగా పడిపోతున్నాయి. దేశ రాజధాని ఢిల్లీ మార్కెట్లో చూసుకుంటే సిల్వర్ రేటు మళ్లీ పడిపోయింది. ఇవాళ కూడా కిలో వెండి రేటు రూ.200 తగ్గింది. గత 5 రోజుల్లో కిలోపై ఏకంగా రూ.3100 దిగివచ్చింది. ప్రస్తుతం ఢిల్లీలో కిలో రేటు రూ.70 వేల 900 పలుకుతోంది. ఇక హైదరాబాద్ మార్కెట్లో చూసుకుంటే వెండి ధర ఇవాళ స్థిరంగా కొనసాగుతోంది. కిలో వెండి రేటు హైదరాబాద్‌లో రూ. 74 వేల 500 మార్క్ వద్ద ట్రేడవుతోంది.హైదరాబాద్ బులియన్ మార్కెట్లో బంగారం రేటు ఇవాళ స్థిరంగా కొనసాగుతోంది. 22 క్యారెట్ల గోల్డ్ రేటు 10 గ్రాములకు రూ. 54 వేల 250 వద్ద కొనసాగుతోంది. ఇక 24 క్యారెట్ల స్వచ్ఛమన పసిడి రేటు 10 గ్రాములకు రూ. 59 వేల 180 వద్ద ట్రేడవుతోంది. ఇక దేశ రాజధాని ఢిల్లీ మార్కెట్లో చూసుకున్నట్లయితే బంగారం ధర ఇవాళ స్థిరంగానే ఉంది. ప్రస్తుతం 22 క్యారెట్ల బంగారం రేటు 10 గ్రాములకు ఢిల్లీలో రూ. 54 వేల 400 పలుకుతోంది. అలాగే 24 క్యారెట్ల మేలిమి బంగారం రేటు రూ. 59 వేల 330 వద్ద కొనసాగుతోంది.

# కలెక్టర్ నన్నూరు హైవే వద్ద ఫుట్వే బ్రిడ్జి పనులను ఆపి ప్రజా ధన వృధా అరికట్టండి.



### విద్యార్థులు ప్రజల ప్రాణాలను కాపాడండి. కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా.



కర్నూలు, జూన్ 26విభారె న్యూస్ : ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి రామకృష్ణ . కలెక్టర్ కార్యాలయం వద్ద ఫుట్వే బ్రిడ్జి తక్షణమే పనులు నిలిపివేయాలని ఫ్లైఓవర్ లేదా అండర్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని పెద్ద ఎత్తున ప్రజా సంఘాలు గ్రామ ప్రజల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమన్ని చేపట్టారు ధర్నా కార్యక్రమానికి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బి నాగన్న అధ్యక్షత వహించారు ఈ కార్యక్రమంలోఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి రామకృష్ణ తోపాటు సిఐటియు మండల అధ్యక్షులు జి శ్రీధర్ రైతు సంఘం మండల సహాయ కార్యదర్శి ఎస్ మధుసూదన్ లు పాల్గొన్నారు ఈ సందర్భంగా జి రామకృష్ణ మాట్లాడుతూ జాతీయ రహదారి పైన ఫ్లై ఓవర్ బ్రిడ్జి లేదా అండర్ బ్రిడ్జి నిర్మించాలని గత అనేక సంవత్సరాలుగా కోరుచున్నాము అయినా ఇంతవరకు ఎటువంటి చర్యలు చేపట్టలేదు ఈ రహదారి పైన అనేకమంది గ్రామస్తులు ప్రయాణికులు ప్రాణాలు కోల్పోయారు ఈ గ్రామాన్ని ఆ నుకొని లొద్దిపల్లె ,మీదివేముల, బైరాపురం, ఉయ్యాలవాడ ఉప్పలపాడు కలుగొట్ల బుక్కాపురం గ్రామాల ప్రజలు నిరంతరం మండల కేంద్రానికి జిల్లా కేంద్రానికి తమ తమ పనుల నిమిత్తము వందలాది మంది వెళు తుంటారు వీరందరూ తమ గ్రామాలకు తిరిగి వచ్చేదాకా ప్రాణాలను అరిచేతిలో పెట్టుకుని రోడ్డు దాటాల్సి ఉందని ఎందుకంటే ఏ వాహనం ఎటునుంటి వచ్చి ఢీకొడుతుందో తెలియని పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు మరియు నన్నూరు గ్రామ విద్యార్థులు వందలాదిమంది హైస్కూలు అవతల వైపు ఉండడంతో రోడ్డు దాటుతూ వస్తూ ఉండాలి వీరి తల్లిదండ్రులు విద్యార్థులకు బడి అయిపోయి ఇంటికి వచ్చేదాకా ఆందోళనతో ఉండే పరిస్థితి ఉంటుందని అన్నారు గతంలో అనేకసార్లు హైవే అథారిటీ మరియు మండల తసిల్దార్ ,కలెక్టర్ ఎమ్మెల్యే గార్ల దృష్టికి తీసుకెళ్లడం జరిగింది అయినా ఇప్పటివరకు ఎటువంటి స్పందన లేదు స్పందన లేకపోగా ఎటువంటి ప్రయోజనం లేని అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా మారే ఫుట్వే బ్రిడ్జి మంజూరు చేసి నెల రోజుల నుండి ఫుట్వే బ్రిడ్జి నిర్మాణ పనులను చేపట్టడం జరిగుతుంది అలాంటి బ్రిడ్జిల వల్ల ప్రజలకు విద్యార్థులకు కఎటువంటి ప్రయోజనం లేదని పిల్లలు ఎనిమిది పది కిలోల బ్యాగులు వేసుకొని ఎక్కే పరిస్థితి లేదని వృద్ధులు మోకాళ్ళ నొప్పులతో ఎక్కే పరిస్థితి లేదని కోటి 30 లక్షల రూపాయలు ఖర్చు చేసి ఈ బ్రిడ్జి నిర్మాణం చేపట్టిన ఉపయోగం లేదని ప్రజాధనం వృధా తప్ప ఏమాత్రం ప్రయోజనం ఉండదని వారు అన్నారు గతంలో అనేకసార్లు చెప్పినా మళ్లీ అదే పనులను ప్రారంభించడం విడ్డూరంగా ఉందని విమర్శించారు ఫుట్వే బ్రిడ్జిలు ఇప్పటికే కర్నూల్లో జనరల్ హాస్పిటల్ మరియు కొత్త బస్టాండ్ వద్ద నిర్మాణం చేపట్టారు ఆ బ్రిడ్జిలు ఎటువంటి ఉ పయోగం లేకుండా నిరుపయోగంగా ఉండి తాగుబోతులకు ఆసాంఘిక కార్యకలాపాలకు అడ్డాలుగా మారాయి ఇక్కడ నిర్మించినా అదే దుస్థితి నెల కుంటుం టుందనిగ్రామస్తులు వాపోతున్నారని అన్నారు పనులు ప్రారంభించిన తర్వాత గత నెల 27 నుండి గ్రామ ప్రజలు విద్యార్థులు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో రెండుసార్లు పనులు బంద్ చేసి ఒక్కరోజు సామూహిక దీక్షలు చేపట్టి కలెక్టర్ స్పందనలో వినతి పత్రం ఇవ్వడం జరిగిందని అయినా ఇంతవరకు ఎటువంటి స్పందన లేదు అని అన్నారు కనుక తక్షణమే కలెక్టర్ పార్లమెంటు సభ్యులు డాక్టర్ సంజీవ్ కుమార్ జోక్యం చేసుకొని ఫుట్వే బ్రిడ్జి నిర్మాణ పనులను నిలిపివేసి హైవే పైన ఫ్లైఓవర్ బ్రిడ్జి లేదా అండర్ బ్రిడ్జి ని నిర్మించాలని వారు డిమాండ్ చేశారు ఇప్పటికైనా కలెక్టర్ స్పందించి ఫుట్వే బ్రిడ్జి పనులు నిలిపివేసి ఫ్లైఓవర్ లేదా అండర్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాల ని డిమాండ్ చేశారు లేనిపక్షంలో ప్రజలందరినీ కూడగట్టి పనులను నిలిపివేయాల్సి వస్తుందని ఏదైనా జరగరానిదిజరిగితే మీరే బాధ్యత వహించాలని అన్నారు అనంతరం ధర్నా కార్యక్రమం వద్దకు డిఆర్ఓ వచ్చి వినతి పత్రం స్వీకరించి మీ సమస్య పరిష్కారం కొరకు కలెక్టర్కు సంబంధిత అధికారులకు విన్నవించి పరిష్కారం అయ్యే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో నన్నూరు గ్రామ ప్రజలు మల్లేష్ సలాం భాష ఆంజనేయులు సంజీ వ దస్తగిరి దానమయ్య సిద్దయ్య బొజ్జన్న రోశన్న వెంకటేశ్వర్లు మధు స్వాములు విజయుడు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్రంలో మహిళలకు రక్షణ కరువు



### ఆగస్టు 26,27,28,29 తేదీల్లో జరిగే ఏపీ మహిళా సమాఖ్య రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి. ఏపీ మహిళా సమాఖ్య (ఎన్ఎఫ్ఐడబ్ల్యు) రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు వి.జయలక్ష్మి, పి.దుర్గభవాని



కర్నూలు, జూన్ 26విభారె న్యూస్ :రాష్ట్రంలో మహిళలపై అత్యాచారాలు, అఘాయిత్యాలు నిరంతరం జరుగుతూనే ఉన్నాయని ఏపీ మహిళా సమాఖ్య (ఎన్ఎఫ్ఐడబ్ల్యు) రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు వి.జయలక్ష్మి, పి.దుర్గభవాని లు అన్నారు.సోమవారం సీపీఐ జిల్లా కార్యాలయంలో ఏపీ మహిళా సమాఖ్య జిల్లా స్థాయి విస్తృత సమావేశం జిల్లా అధ్యక్షురాలు ఎస్. గిడ్డమ్మ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సమావేశాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళలపై అత్యాచారాలు,అఘాయిత్యాలు పెరిగాయని అన్నారు.జగన్ మోహన్ రెడ్డి అధికారంలోకి రాకముందు నేను అధికారంలోకి వస్తే మహిళకు పెద్ద పీట వేసి, భద్రత కలిపిస్తానని, అనేక సభల్లో ప్రతి అక్క కు తమ్ముడిగా, చెల్లెమ్మలకు అన్నగా,అవ్వలకు మనవడిగా ఉంటానని అనేక ప్రగల్భాలు పలికి,మహిళలను కాపాడడంలో ఘోరంగా విఫలమయ్యాడని విమర్శించారు.స్వయంగా అధికార పార్టీ ప్రజా ప్రతినిధులే మహిళలను వేధిస్తున్నప్పటికీ కూడా ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి స్పందించకపోవడం చాలా దారుణమని ఆగ్రహం వ్యక్తం చేశారు.బాపట్ల జిల్లాలో అమర్నాథ్ అనే ఒక పదవ తరగతి విద్యార్థి కొంతమంది అధికార పార్టీ అండతో చెలామణీ అవుతున్న కొంతమంది యువకులను మా అక్క ను ఎందుకు వేధిస్తున్నారని ప్రశ్నించి, అడ్డు చెప్పాడనే నెపంతో పెట్రోల్ పోసి అతి దారుణంగా హత్య చేస్తే, ప్రభుత్వం ఇప్పటి వరకు కూడా ఆ ఘటనపై స్పందించి,చర్యలు తీసుకోకుండా ఉండడానికి కారణం ఏమిటని ప్రశ్నించారు.కేంద్రంలో రెండవ సారి అధికారంలోకి బీజేపీ ప్రభుత్వం మహిళలల పట్ల వివక్షత ప్రదర్శిస్తున్నారు.కేంద్ర ప్రభుత్వం గ్యాస్ ధరలు నిరంతరం పెంచుతూ పేద, సామాన్య, మధ్య తరగతి ప్రజానీకం పై ఆర్థిక భారాలు మోపుతుందని అన్నారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న మహిళా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టేందుకు భవిష్యత్తు రూపకల్పన కోసం ఆగస్టు నెల 26,27,28,29 తేదీల్లో నంద్యాల జిల్లా కేంద్రంలో రాష్ట్ర మహాసభలు నిర్వహిస్తున్నామని, ఈ సభలకు మహిళా పెద్ద ఎత్తున తరలిరావాలని వారు పిలుపునిచ్చారు.సీపీఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య మాట్లాడుతూ బీజేపీ ప్రజా ప్రతినిధులు మహిళలలను లైంగికంగా వేధిస్తున్నారని ఆరోపించారు. భారతదేశానికి పేరు, కీర్తి ప్రతిష్టలు తెచ్చిన మహిళా రెజ్లర్లపై బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషణ్ చరణ్ సింగ్ లైంగిక వేధింపులకు పాల్పడితే ప్రధాని నరేంద్ర మోడీ స్పందించకుండా, పైగా ఎంపీ కె మద్దతునిస్తూ, కాపాడుతున్నాడని అన్నారు.లేనివి ఉన్నట్లుగా సృష్టించి రాజీవ్ గాంధీ పార్లమెంట్ సభ్యత్వం రద్దు చేశారని, అనేక అభియోగాలు ఎదుర్కొంటున్న బ్రిజ్ భూషణ్ పై వేటు వేసి, పార్లమెంట్ సభ్యత్వం రద్దు చేయకపోవడం వెనక ఉన్న ఆంతర్యమేమిటని అన్నారు.కావున ఇప్పటికైనా మహిళలల భద్రత కొరకు మహిళా చట్టాలను పటిష్టంగా అమలు చేయాలని అన్నారు. లేనిపక్షంలో మహిళలల ఆగ్రహానికి గురికాక తప్పదని వారు హెచ్చరించారు.ఈ సమావేశంలో ఏపీ మహిళా సమాఖ్య రాష్ట్ర నాయకురాలు ఆర్.సుగుణమ్మ, నగర అధ్యక్ష,కార్యదర్శులు పి.శ్రావణి,వరలక్ష్మీ,పావని, సుధా దేవి, జయమ్మ,బీసమ్మ,శశికళ, నాగేశమ్మ,ఎవిమ్మగనారం నాయకురాలు వీరమ్మ,సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జి.రంగన్న, సీపీఐ నగర కార్యదర్శి వి.రామకృష్ణారెడ్డి,సహాయ కార్యదర్శులు సి.మహేష్, డి.శ్రీనివాసరావు, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి నాగరాజు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర భూ సర్వే కు రైతులు సహకరించండి

నంద్యాల మా ప్రతినిధి జూన్ 26 విభారె న్యూస్ :-. మహానంది మండలంలోని గ్రామాల్లో జరిగే సమగ్ర భూ సర్వే కు రైతులు సహకరించాలని భూ సర్వే ప్రత్యేక డిప్యూటీ తాసిల్దార్ కామేశ్వర్ రెడ్డి రైతులను కోరారు. మండలంలోని బొల్లవరం గ్రామంలో నీ పంచాయతీ కార్యాలయంలో రైతులతో జరిగిన ముఖాముఖి కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ సర్వే రైతులకుఎంతోఉపయోగపడుతుందని ఇలాంటి సువర్ణ అవకాశాన్ని రైతులు జారవిడుచుకోవద్దని కోరారు. సర్వే చేసే ముందు రైతులకు తెలియజేస్తామని గ్రామాల్లో చాటింపు కూడా వేయిస్తామని అందరూ రైతులు సహకరిస్తే జగనన్న భూ సంస్కరణలు అమలులోకి తెచ్చినట్లు అవుతుందని తెలిపారు. దళారులతో చేయించకుండా రైతులు తమ పంట పొలాలకు సంబంధించి రికార్డులను చట్ట పరంగా నమోదు చేయించుకునే అవకాశం వదులుకోవద్దని సూచించారు. సర్వే జరుగుతున్న సమయంలో రైతుల వద్ద ఉన్న పొలాలకు సంబంధించి రికార్డులను లేదా సంబంధిత పత్రాలను సంబంధిత అధికారులకు చూపిస్తే ఎలాంటి విభేదాలు లేకుండా సమగ్ర భూ సర్వే జరుగుతుందన్నారు. ఏవైనా ఫిర్యాదులు ఉంటే గ్రామ ,మండల, రెవెన్యూ డివిజన్, పరిధిలో పరిష్కారం కాకపోతే జిల్లా కలెక్టర్ స్థాయిలో విచారణకు అవకాశం ఉ ంటుందన్నారు. అపోహలు వీడి రైతులు సహకరించాలని భూ సర్వే స్పెషల్ డిప్యూటీ తాసిల్దార్ కామేశ్వర్ రెడ్డి రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జమాల్ బి వీఆర్వో చలమయ్య పంచాయతీ కార్యదర్శి సుమాంజలి సర్వేయర్లు పవన్, శ్రీధర్ రైతులు పాల్గొన్నారు.



## జిల్లా కేంద్రంలో డ్రగ్స్ పై అవగాహన ర్యాలీ



నంద్యాల మా ప్రతినిధి జూన్ 26 విభారె న్యూస్ :-మాదకద్రవ్యాలు అక్రమ రావాణాతో పాటు వాడకం కూడా నేరం. వినియోగించే వారి పై కూడా చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని. మాదకద్రవ్యాలు అక్రమ రవాణ చేసే వారిపై పీడీ యాక్టు నమోదు చేస్తామని. .నంద్యాల జిల్లా అడిషనల్ ఎస్పీ అడ్మిన్ జి.వెంకటరాముడు అన్నారు. నంద్యాల జిల్లా ఎస్పీ శ్రీ కె. రఘువీర్ రెడ్డి ఆదేశాలమేరకు నంద్యాల జిల్లాలో నంద్యాల జిల్లా అడిషనల్ ఎస్పీ అడ్మిన్ జి. .వెంకటరాముడు . మాదకద్రవ్యాల వినియోగం మరియు అక్రమ రవాణాను రూపుమాపడానికి నంద్యాల పట్టణములోని మున్సిపల్ ఆఫీస్ వద్ద నుండి శ్రీనివాస సెంటర్ వరకు పోలీసుల మరియు గ్రామా/వార్డు మహిళా కార్యాదర్శులతో మరియు విద్యార్థిని విద్యార్థులతో కలిసి ర్యాలీని జిల్లా అడిషనల్ ఎస్పీ అడ్మిన్. మున్సిపల్ కమిషనర్ రవి చంద్రా రెడ్డి . జెండా ఊపి ర్యాలీ ని మొదలుపెట్టారు. ఈ ర్యాలీ సంజీవనగర్ మీదుగా శ్రీనివాస సెంటర్ చేరుకుంది. అక్కడ మాదక ద్రవ్యాల నిరోదకం పై ప్రతిజ్ఞ చేయించారు. విా కాలేజీన్ లేదా స్కూల్స్ సమీపంలో మాదకద్రవ్యాల అమ్మకాలు జరిగిన ఎడల వెంటనే డయల్ 100 కు గాని మాదాకద్రవ్యాల

కంప్లైంట్ ప్రత్యేక నెంబర్ 14500 కు లేదా నంద్యాల జిల్లా పోలీస్ నెంబర్ 9154987020 కు వెంటనే సమాచారాన్ని అందించి మాదకద్రవ్యాల వినియోగం పట్ల కఠినంగా వ్యవహరిస్తున్న పోలీసు వారికి సహాయ సహకారాలు అందించాలని విద్యార్థినీ విద్యార్థులను నంద్యాల జిల్లా పోలీసు శాక కోరడమైనది.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ జి .వెంకట రాముడు గారితో పాటు నంద్యాల టౌన్ డిఎస్పి సి. మహేశ్వర్ రెడ్డి. డీఎస్పీ శ్రీధర్ రావు ,సీఐలు ప్రభాకర్ రెడ్డి ,నరసింహులు , రామకృష్ణ ,రవీంద్ర లు మరియు స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో పోలీసులు , విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ స్మృతి వనం ఇంకెప్పుడు

విజయవాడ, జూన్ 26,ఏపీలో అంబేద్కర్ విగ్రహ నిర్మాణం సాగుతూనే ఉంది. వారం పదిరోజులకోసారి మంత్రులు, అధికారులు సందర్శించడం, నేడో రేపో రెడీ అయిపోతుందని ప్రకటించడం పరిపాటిగా మారింది. రూ.400కోట్ల రుపాయల బడ్జెట్ పెరిగినా విగ్రహ నిర్మాణం మాత్రం అనుకున్న స్థాయిలో ముందుకు కదలడం లేదు. అంబేద్కర్ 125వ జయంతిని పురస్కరించుకుని మొదలుపెట్టిన 125 అడుగుల విగ్రహ నిర్మాణం కొనసాగుతోంది. విజయవాడ నడిబొడ్డన స్వరాజ్య మైదానంలో భారీ అంబేద్కర్ విగ్రహ నిర్మాణాన్ని చేపట్టారు. నిర్మాణ పనులు ఏడాది క్రితమే పూర్తి కావాల్సి ఉన్నా డిజైన్లు ఖరారు కాకపోవడం, నిధుల లేమి వంటి సమస్యలతో దాదాపు ఏడాది ఆలశ్యంగా పనులు ప్రారంభం అయ్యాయి. ఈ ఏడాది ఏప్రిల్ నాటి పనులు పూర్తి చేస్తామని ప్రకటించినా చేయలేకపోయారు.ఎస్సీ సబ్ ప్లాన్ నిధులతో ప్రారంభించిన అంబేద్కర్ విగ్రహ నిర్మాణం అంచనాలు రెట్టింపయ్యాయి. పొరుగున తెలంగాణ రాష్ట్రంలో అన్ని హంగులతో రూ.200కోట్ల రుపాయల వ్యయంతో విగ్రహ నిర్మాణం పూర్తైతే అదే తరహా విగ్రహానికి ఏపీలో రూ.400కోట్లకు అంచనాలు పెంచారు.సబ్ ప్లాన్ నిధులతో చేపట్టిన విగ్రహ నిర్మాణంలో దానికి సంబంధం లేని పనులు కూడా కలిపేసి అంచనాలు పెంచారనే ఆరోపణలు ఉన్నాయి. ప్రాథమికంగా రూ.380 కోట్ల రుపాయల వ్యయంతో నిర్మిస్తున్న అంబేద్కర్ స్మృతివనం ప్రాజెక్టు నత్తనడకన సాగుతున్నా అంబేద్కర్ జయంతి రోజుకు పనులు పూర్తి అవుతాయని మొదట్లో చెబుతూ వచ్చారు. ముఖ్యమంత్రి మొదలుకుని మంత్రులు, అధికారుల వరకు

## మూడేళ్ల నుంచి కొనసాగో...తున్న పనులు

వారం, పదిరోజులకో సారి విగ్రహ నిర్మాణం పరిశీలించడం సిద్దమైపోతుందని ప్రకటనలు గుప్పించారు. చివరకు గడువులోగా పూర్తి కాదని తెలిసి జులై నాటికి సిద్ధం చేస్తామని ప్రకటించారుఆ గడువులోగా కూడా విగ్రమ నిర్మాణం పూర్తి కాదని తెలిసినా గత ఆర్నెల్లుగా మంత్రులు, అధికారులు అబద్దాలతో జనాల్ని మభ్య పెడుతూ వచ్చారు. అంబేద్కర్ జయంతి నాటికి విగ్రహ నిర్మాణం పూర్తి కాదని తెలిపోవడంతో జులై నాటికి నిర్మాణం పూర్తి చేస్తామని ప్రకటించారు. ప్రస్తుత పరిస్థితుల్లో జులై నాటికి కూడా విగ్రహ నిర్మాణం సాధ్యం కాదని తేలిపోయింది. సగానికి పైగా విగ్రహ నిర్మాణం పూర్తి చేయాల్సి ఉంది.అంబేద్కర్ స్మృతివనం నిర్మాణ వ్యయం రూ.268 కోట్ల నుంచి రూ.380 కోట్లకు చేరినట్లు మంత్రి, అంబేద్కర్ నిర్మాణ కమిటీ ఛైర్మెన్ మేరుగు నాగార్జున వెల్లడించారు. నిర్మాణ వ్యయం పెరిగినా నాణ్యతలో ఎక్కడా రాజీపడకుండా జరుగుతున్న స్మృతివనం, 125 అడుగుల అంబేద్కర్ విగ్రహ నిర్మాణ పనులను జూలై నాటికి పూర్తి చేస్తామని కొద్ది నెలల క్రితం ప్రకటించారు. 2020లో అంబేద్కర్ స్మృతి వనం నిర్మాణానికి వైసీపీ ప్రభుత్వం శంకుస్థాపన చేసింది.ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి విజయవాడ లో వేల కోట్ల రుపాయల విలువైన పీడబ్ల్యుడీ గ్రౌండ్స్ భూములను అంబేద్కర్ స్మృతివనం నిర్మాణానికి కేటాయించడంతో పాటుగా రూ.268 కోట్ల ను మంజూరు చేశారు. స్మృతివనం ప్రాంగణాన్ని అత్యాధునిక పద్ధతుల్లో సుందరీకరించాలని నిర్ణయించడంతో అదనంగా మరో రూ.106 కోట్లను మంజూరు చేశామన్నారు. పురపాలక శాఖ మరో రూ.6 కోట్లను స్మృతివనం పనులకు మంజూరు చేసిందని, ప్రస్తుతం అంబేద్కర్ స్మృతివనం నిర్మాణ వ్యయం రూ.380 కోట్లకు చేరిందని వివరించారు.విగ్రహావిష్కరణ పూర్తయ్యే సమయానికి అంచనా వ్యయం రూ.400 కోట్లు దాటే అవకాశం ఉందని అభిప్రాయపడ్డారు. అయితే నిర్మాణ వ్యయం ఎంతగా పెరిగినా స్మృతివనం పనులు చరిత్రలో మిగిలిపోయేలా చేయాలని సీఎం జగన్మోహన్ రెడ్డి ఆదేశించడంతో దేశంలో మరెక్కడా లేని విధంగా ఈపనులను పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని చెప్పారుఅంబేద్కర్ విగ్రహ నిర్మాణంతో పాటు విజయవాడలో ఫుట్‌పాత్‌ల మీద గ్రానైట్‌లు పరిచే కార్యక్రమాన్ని కూడా అధికారులు చేపట్టారు. ఎక్కడా లేని విధంగా ఫుట్‌పాత్‌లను గ్రానైట్ రాళ్లతో అలంకరించడానికి అంబేద్కర్ స్మృతి వనం నిధుల్ని వినియోగిస్తున్నారు. విగ్రహ నిర్మాణంలో భారీ ఎత్తున అవకతవకలు జరుగుతున్నాయనే ఆరోపణలు కూడా ఉన్నాయి.పొరుగు రాష్ట్రంలో రూ.200కోట్లతో విగ్రహ నిర్మాణం, ఆడిటోరియం, లైబ్రరీ వంటి హంగులు పూర్తి చేస్తే ఏపీలో అవే పనులకు రూ.400కోట్లు ఎలా అవుతున్నాయనే లెక్కలు మాత్రం బయటపెట్టడం లేదు. అంచనాలు భారీగా పెరిగినా విగ్రహ నిర్మాణం మాత్రం ఎప్పటికి పూర్తవుతుందనేది మాత్రం స్పష్టంగా చెప్పలేకపోతున్నారు. ఎన్నికల నాటికి విగ్రహాన్ని రెడీ చేయాలని మాత్రం భావిస్తున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి.

## ఫ్యాన్ రెక్కలు... విరిగిపోతున్నాయా...

విశాఖపట్టణం, జూన్ 26, ఈ మధ్య ఏపీలో ఎక్కడ చూసిన వైసీపీ ఎమ్మెల్యేలని ప్రజలు నిలదీస్తున్న సన్నివేశాలే కనిపిస్తున్నాయి. తమ సమస్యలని పరిష్కరించాలని చెప్పి ప్రజలు?ఎక్కడకక్కడ వైసీపీ ప్రజాప్రతినిధులని ప్రశ్నిస్తున్నారు. గత మూడేళ్లుగా ప్రజల్లో పెద్దగా తిరగని ఎమ్మెల్యేలు?జగన్ దెబ్బకు ఒక్కసారిగా ప్రజల్లోకి వచ్చారు. ఎమ్మెల్యేలు గడప గడపకు వెళ్లాలని జగన్ పిలుపునిచ్చిన విషయం తెలిసిందే. అలాగే ప్రజల్లో బలం ఉన్నవారికే నెక్స్ట్ సీట్లు కూడా ఇస్తానని చెప్పారు.దీంతో ఎమ్మెల్యేలంతా ప్రజల్లో తిరగడం మొదలుపెట్టారు. అయితే మూడేళ్లుగా కనిపించని ఎమ్మెల్యేలు ఒక్కసారిగా కనిపించేసరికి ప్రజలు తమ సమస్యలని ఏకరువు పెడుతున్నారు. సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేలని నిలదీస్తున్నారు?పథకాలు అందడం లేదని, అభివృద్ధి జరగడం లేదని, అలాగే పన్నుల భారం పెంచడంపై ప్రజలు, ఎమ్మెల్యేలపై తిరగబడే పరిస్తితి. మరి ప్రజలు నిలదీస్తున్నప్పుడు ఓపికగా సమాధానం చెప్పాల్సిన బాధ్యత ఎమ్మెల్యేలపై ఉంటుంది..అలాగే తప్పులు జరగకుండా చూసుకుంటామని, తాము అండగా ఉంటామని భరసా ఇవ్వాలి.మరి వైసీపీ ప్రజా ప్రతినిధులు అలాగే చేస్తున్నారా? అంటే అబ్బే లేదనే చెప్పాలి..ప్రజలు నిలదీస్తున్నారని చెప్పి. ఎమ్మెల్యేలే ప్రజలపై తిరగబడే పరిస్తితి కనిపిస్తోంది. ప్రశ్నిస్తున్న వారిపై ఎమ్మెల్యేలు ఫైర్ అయిపోతున్నారు?పైగా వరుష పదజాలంతో తిడుతున్నారు? పోలీసులతో కేసులు కూడా పెట్టిస్తున్నారు. తాజాగా విజయవాడ వెస్ట్ లో పర్యటించిన ఎమ్మెల్యే వెల్లంపల్లి శ్రీనివాస్ ని ఓ యువకుడు ప్రశ్నించాడు?.మీరు 1500 కోట్లు అవినీతి చేశారని ఆరోపణలు వస్తున్నాయని చెప్పుకొచ్చాడు. .దీనికి సరైన వివరణ ఇవ్వాల్సిన బాధ్యత ఎమ్మెల్యేపై ఉంటుంది. యువకుడుపై కేసు పెట్టి విచారించాలని ఎమ్మెల్యే? పోలీసులకు ఆదేశాలు జారీ చేశారు.

## బస్సు యాత్ర ఏర్పాట్లు పరిశీలించిన డా.చదలవాడ

నరసరావుపేటటీడీపీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ప్రజా చైతన్య బస్సు యాత్ర ఏర్పాట్లను నరసరావుపేట నియోజకర్గ టీడీపీ ఇన్-చార్జ్ డా??చదలవాడ అరవింద బాబు పరిశీలించారు.నరసరావుపేట మండలం కాకాని నుండి కోటప్పకొండ, ఎల్లమంద, నరసరావుపేట పట్టణం ములకలూరు వరకు ఈ యాత్ర సాగనుంది.ఇందుకు సంబందించిన వసతి,భోజన ఏర్పాట్లను స్థానిక నేతలతో కలిసి డా??చదలవాడ పరిశీలించారు .అనంతరం ఆయన మాట్లాడుతూ...టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు మహానాడులో ప్రకటించిన మ్యానిపెస్టో పై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు,వైసీపీ వైఫల్యాలు ప్రజల్లో ఎండగట్టేందుకు ఈ యాత్ర చేపట్టమన్నారు.వైసీపీ పాలనలో అన్ని వర్గాలు తీవ్రంగా నష్టపోయాయని వచ్చే ఎన్నికల్లో టీడీపీ గెలిపించేందుకు ప్రజలంతా సిద్దంగా ఉన్నారని డా??చదలవాడ అరవింద బాబు తెలిపారు.

# పనులు ఫుల్.. సేవలు నిల్, గ్రామ సచివాలయాలతో చిక్కులు

కర్నూలు, జూన్ 26, ప్రజల ముందుకే పౌర సేవల లక్ష్యంతో ప్రారంభమైన గ్రామ, వార్డు సచివాలయాల్లో ఆధార్ సేవలు పడకేస్తున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా ఎంపిక చేసిన గ్రామ, వార్డు సచివాలయాల్లో గత ఏడాది చివర్లో ఆధార్ సేవలను ప్రభుత్వం ప్రారంభించింది. పనుల భారంతో అవి కాస్త మూలన పడ్డాయి.ప్రైవేట్ ప్రాంగణాల్లో ఆధార్ సేవల్ని నిలిపి వేయాలనే యూఐడిఏఐ సంస్థ నిర్ణయంతో రాష్ట్ర వ్యాప్తంగా ప్రైవేట్ మీ సేవా కేంద్రాల్లో దాదాపు ఏడాది క్రితం ఆధార్ సేవలు నిలిచిపోయాయి. ప్రభుత్వ కార్యాలయ ప్రాంగణాలు, తాసీల్దార్ కార్యాలయాల్లో, అనుమతించిన కేంద్రాల్లో మాత్రమే ఆధార్ సెంటర్లను ఏర్పాటు చేయాలని నిర్ణయించడంతో చాలా కాలం పాటు ఆధార్ సేవల విషయంలో ప్రజలకు ఇబ్బందులు తలెత్తాయి.ఆధార్ దుర్వినియోగాన్ని అరికట్టడంతో పాటు ప్రభుత్వ ఉద్యోగుల పర్యవేక్షణ ఉండేలా ఆధార్ సంస్థ సంస్కరణలు చేపట్టింది. దీంతో గత ఏడాది రాష్ట్ర వ్యాప్తంగా ఆధార్ సేవలు నిలిచపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఆధీకృత కేంద్రాల్లో ఆధార్ సేవల్ని పొందడానికి తీవ్రంగా శ్రమించాల్సి వచ్చింది. ఈ సమస్యలను పరిష్కరించడానికి ఏపీ ప్రభుత్వం గ్రామ, వార్డు సచివాలయాల్లో ఆధార్ సేవల్ని అందుబాటులోకి తీసుకురావాలని నిర్ణయించింది.ఎంపిక చేసిన గ్రామ, వార్డు సచివాలయాల్లో పైలట్ ప్రాజెక్టుగా గత ఏడాది నవంబర్, డిసెంబర్ మధ్య ఆధార్ సేవల్ని అందుబాటులోకి తీసుకువచ్చారు. గ్రామ, వార్డు సచివాలయ శాఖ ఆధ్వర్యంలోనే అన్ని రకాల ఆధార్ సేవల్ని దశల వారీగా రాష్ట్ర వ్యాప్తంగా విస్తరించారు. ఇందుకోసం ప్రతి సచివాలయంలో ఉన్న డిజిటల్ అసిస్టెంట్‌లకు ప్రత్యేక శిక్షణ ఇప్పించారు.సచివాలయాల్లో ఆధార్ సేవలు అందిస్తున్నామని విస్తృతంగా ప్రచారం చేశారు. కొద్ది నెలల పాటు ఈ కార్యక్రమం సజావుగానే సాగిన తర్వాత సాంకేతిక కారణాలతో అది కాస్త మూలన పడింది. ప్రస్తుతం విద్యా సంవత్సరం ప్రారంభమైంది. స్కూళ్లలో చేరే విద్యార్థులతో పాటు, నర్సరీల నుంచి మొదటి తరగతిలో ప్రవేశించే వారికి కూడా ఆధార్ డేటా అప్డేట్ చేయాల్సిన అవసరం ఉంటుంది. ఈ క్రమంలో పట్టణ ప్రాంతాలతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో కూడా గ్రామ, వార్డు సచివాలయాల్లో ఆధార్ సేవలు అరకొరగా అందుతున్నాయి.విద్యా సంవత్సరం ప్రారంభం కావడంతో ప్రభుత్వం అందించే పథకాలను పర్యవేక్షించడం, లబ్దిదారులను ఎంపిక చేయడం, వారికి సంబంధించిన వివరాలను పొందుపరచడంతో పాటు అన్ని రకాల ప్రభుత్వ పథకాలకు

సంబంధించిన డేటా అప్డేట్ చేసే పనుల భారం కంప్యూటర్ అసిస్టెంట్ ఉద్యోగులపై పడింది.దీంతో సచివాలయాల్లో ఆధార్ సేవలకు తాత్కలికంగా స్వస్తి చెప్పారు. ప్రస్తుతం సచివాలయాల్లో ఆధార్ సేవలు అందించలేమని, కొద్ది రోజుల తర్వాత వాటిని ప్రారంభిస్తామనే చెబుతున్నారు. దీంతో బ్యాంకులు, పోస్టాఫీసుల వంటి వాటిపై ఆధారపడాల్సి వస్తోంది. మరోవైపు కార్వీ వంటి ఆధీకృత సంస్థల్లో మినహా మిగిలన చోట్ల సర్వర్ సమస్యలతో ఆధార్ పొందడం, పాత వాటిలో వివరాలు మార్చడం సాధ్యపడటం లేదు.విజయవాడ వంటి నగరాల్లో కొన్ని కేంద్రాల్లోనే గంటల తరబడి ఎదురు చూపులు చూడాల్సి వస్తోంది. సచివాలయ ఉద్యోగులు మాత్రం ఉన్నతాధికారుల ఆదేశాలతోనే ఆధార్ సేవల్ని తాత్కలికంగా నిలిపివేసినట్లు చెబుతున్నారు. ప్రతి సోమవారం మధ్యాహ్నం మాత్రమే ఆధార్ సేవలు అందిస్తున్నట్లు చెబుతున్నారు. సచివాలయాల్లో అన్ని హంగులతో ఆధార్ కేంద్రాలను ఏర్పాటు చేసినా సిబ్బంది అందుబాటులో లేకపోవడంతో అవి కాస్త నిరుపయోగంగా మారాయి

## గుబ్బా చౌల్ట్రీలో కుటుంబ వివాదం

తిరుమల, జూన్ 26, తిరుమల గుబ్బా చౌల్ట్రీలో కుటుంబ వివాదం నడుస్తోంది. ఆర్ ఆర్ నాథన్ ఆధ్వర్యంలో గుబ్బా చౌల్ట్రీ ఏర్పాటు చేయగా.. ప్రస్తుతం ఇది కరెప్షన్ కు అడ్డాగా మారిందని ఆర్ ఆర్ నాథన్ చిన్న కొడుకు అరుణ్ కుమార్ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆర్య వైశ్యుల కోసం తిరుమలలో గుబ్బా, చిత్తూరులో చారిటీ సత్రాలు ఉన్నాయని తెలిపారు. గుబ్బా చౌల్ట్రీ ఫామిలీ ప్రాపర్టీ కాదు... దాతల సహకారంతో కట్టిందని ఆయన గుర్తు చేశారు. ఇప్పుడు తన అన్నలైన జీవన్ కుమార్, అశ్విన్ కుమార్ లు ఫామిలీ ప్రాపెర్టీగా వినియోగిస్తున్నారని వివరించారు. తన తండ్రి ఆర్‌ఆర్ నాథన్ బ్రతికి ఉన్న సమయంలో రూ. 300 లకే రూములు ఇచ్చే వాళ్ళమని చెప్పారు. కానీ ఇప్పుడు నాన్ ఏసీ రూములు రూ. 1500, ఏసీ రూములు రూ. 2000 వేలుగా మార్చేశారన్నారు. ఇది ధర్మసత్రం అని.. ఇందులో ధర్మ కార్యక్రమాలు మాత్రానే సాగాలని చెప్పారు. అక్రమాలకు తావు ఇవ్వకుండా ఉండాలని అన్నారు. ఆర్య వైశ్యుల నుంచి గుబ్బ సత్రాన్ని దూరం చేస్తున్నారని వాపోయారు.ఇతర కులాల వారికీ అధిక రేట్లకు రూములను విక్రయిస్తున్నారని అరుణ్ కుమార్ తెలిపారు. గతంలో 70 రూములు ఆర్య వైశ్యులకు, దాతలకు ఇచ్చేవాళ్లని... కానీ ఇప్పుడు 20 రూములు కూడా ఇవ్వడం లేదని స్పష్టం చేశారు. ఇతర కులాల వారు సత్రానికి వస్తే.. ఫేక్ డొనేషన్ స్లిప్ ఇస్తున్నారని వెల్లడించారు. దాతకు రూ. 500 కు రూము కేటాయించాలని 20 రూములు ఇస్తుంటే... మిగిలిన రూములు రూ 2 వేలకు విక్రయిస్తున్నారని వివరిస్తున్నారు. ప్రస్తుతం గుబ్బా చౌల్ట్రీలో కుటుంబ రాజ్యం సాగుతుందన్నారు. అలాగే జీవన్ కుమార్, అశ్విన్ కుమార్ లు ఇందుకోసం చెన్నైలో ప్రత్యేక కార్యాలయాన్ని ఏర్పాటు చేసుకున్నారని కూడా అరుణ్ కుమార్ వ్యాఖ్యానించారు. ఇది ఇలానే కొనసాగితే టీటీడీ సత్రాన్ని హ్యాండ్ ఓవర్ చేసుకొనే అవకాశం ఉందని చెప్పారు.

# మూడు ప్రాంతాల్లో భారీ సభలు

రాజమండ్రి, జూన్ 26, ఆంధ్రప్రదేశ్‌లో వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికల నాటికి భారతీయ జనతా పార్టీని బలోపేతం చేసి నాయకత్వాన్ని పటిష్టం చేసేందుకు చర్యలు వేగవంతం చేస్తోంది. త్వరలోనే ప్రత్యేక కార్యక్రమాలను ప్లాన్ చేయాలని భావిస్తోంది. ఎట్టి పరిస్థితుల్లో ఎన్నికల నాటికి భారతీయ జనతా పార్టీ మిగిలి పార్టీలతో పోటీగా రణక్షేత్రంలో నిలబడాలనే ఆలోచనలో ఉన్నట్లుగా చెబుతున్నారు. పరిస్థితులు ఎలా ఉన్నా, ప్రత్యర్థులు ఎలాంటి ఎత్తుగడలు వేసినా డోంట్ కేర్ అనేలా ఉండాలని స్కెచ్ వేస్తోంది. ముందుగానే క్లారిటితో పోటీలో భాగం కావాలనే ఆలోచనతో పార్టీని నడిపేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్టు టాక్. తెలుగు రాష్ట్రాల్లో ఇప్పటికే తెలంగాణాలో కీలకంగా భారతీయ జనతా పార్టీ రాజకీయాల్లో చక్రం తిప్పుతోంది. అయితే తెలంగాణాలో కన్నా ఆంధ్రప్రదేశ్‌లో పార్టీని అనుకున్న స్థాయిలో బలోపేతం చేయలేకపోయారు. తెలంగాణలో కనిపించన దూకుడు ఆంధ్రప్రదేశ్ నాయకుల్లో లేదు. మీడియా ముందు కాస్త కూస్తో స్పీడున్నట్టు కనిపిస్తున్నా క్షేత్రస్థాయిలో ఆ ఊపు లేదన్నది బీజేపీ నేతల మాట. కేంద్రంలో భారతీయ జనతా పార్టీ తొమ్మిది సంవత్సరాల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా జిల్లాల వారీగా సభలను నిర్వహిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్‌కు కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ చేసిన సహకరాన్ని గురించి వివరించే పనిలో నేతలు ఉన్నారు. కేంద్ర మంత్రి భారతీ ప్రవీణ్ పరివార్‌తోపాటుగా రాష్ట్రానికి చెందిన భారతీయ జనతా పార్టీ నేతలు జిల్లాల వారీగా సమావేశాల్లో పాల్గొంటున్నారు. కేంద్రం అందిస్తున్న సహకారాన్ని వివరించటంతోపాటుగా రాష్ట్రంలో అధికారంలో ఉన్న వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను ప్రజల ముందు పెడుతున్నారు. ఆంధ్రప్రదేశ్‌కు చివరి ముఖ్యమంత్రిగా పని చేసిన కిరణ్ కుమార్ రెడ్డి ప్రస్తుతం భారతీయ జనతా పార్టీలో చేరారు. దీంతో ఆయన్ను కేంద్రంగా చేసుకొని ఆంధ్రప్రదేశ్‌లో భారతీయ జనతా పార్టీని యాక్టివ్ చేయాలనే ఆలోచనలో కూడ కేంద్ర నాయకత్వం ఉందని అంటున్నారు. రాయలసీమ, కోస్తా, ఉత్తరాంధ్ర ప్రాంతాల్లో రోడ్ షోలను నిర్వహించేందుకు అవసరమైన ప్లాన్ రూపొందించేందుకు చర్యలు తీసుకుంటున్నారట. అయితే ఈ కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా ఉండేలా రూట్ మ్యాప్‌ను తయారు చేయాలని భావిస్తున్నట్లుగా పార్టీలో చర్చ జరుగుతుంది.ప్రస్తుతం భారతీయ జనతా పార్టీ నేతల్లో రకరకాలుగా ఆలోచనలు వ్యక్తం అవుతున్నాయి. ఎవరు ఎమన్నా, మాస్ క్రౌడ్‌ను సంపాదించుకునేందుకు పార్టీ విశ్వ ప్రయత్నాలు చేయాల్సి వస్తోంది. భారతీయ జనతా పార్టీ నిర్వహిస్తున్న కార్యక్రమాలకు జనాన్ని తరలించటం ప్రస్తుం సవాల్‌గా మారింది. అయితే పార్టీని మాస్‌లోకి తీసుకువెళ్ళాలంటే ఆ దిశగా తీసుకోవాల్సిన చర్యలు గురించి పార్టీ నేతలు నానా తంటాలు పడుతున్నారు.

## పక్క చూపులు చూస్తున్న గల్లా ఫ్యామిలీ

తిరుపతి, జూన్ 26, ఏపీలో తెలుగుదేశం పార్టీ పరిస్తితి కాస్త విచిత్రంగా ఉందనే చెప్పాలి?ఆ పార్టీ కాస్త పుంజుకున్నట్లే కనిపిస్తుంది?మళ్ళీ వెంటనే కిందకు పడుతున్నట్లు ఉంటుంది. అసలు టోటల్ గా పార్టీ పరిస్తితి కన్ఫ్యూజన్ గా ఉందని చెప్పాలి. సరే ఎలా ఉన్నా సరే అధినేత చంద్రబాబు మాత్రం పార్టీ కోసం ఇంకా కష్టపడుతూనే ఉన్నారు. ఈ వయసులో కూడా పార్టీని నిలబెట్టడానికి ప్రయత్నిస్తున్నారు.అయితే చంద్రబాబు మాత్రం కష్టపడుతున్నారు గాని, కింద ఉన్న నేతలు మాత్రం ఆ స్థాయిలో పనిచేస్తున్నట్లు కనిపించడం లేదు. ఏదో కొందరు మాత్రవే ఎఫెక్టివ్ గా పనిచేస్తుంటే?మరికొందరు మొక్కుబడిగా పనిచేస్తున్నారు. ఇంకా కొందరు నేతలైతే పార్టీలో కనిపించడం లేదు. ఇలా పార్టీలో రకరకాల పరిస్తితులు ఉన్నాయి. ఇదే క్రమంలో కొందరు నేతలు పార్టీకి ప్లస్ అవుతుంటే, మరికొందరు మైనస్ అవుతున్నారు. అలాగే వైసీపీ నుంచి కొందరు టీడీపీలోకి వచ్చేందుకు ప్రయత్నిస్తుంటే?.మరికొందరు పరిస్తితులని బట్టి టీడీపీని వదిలేయడానికి చూస్తున్నారు.టీడీపీ అధికారం కోల్పోయాక చాలామంది నేతలు వైసీపీ వైపుకు వెళ్ళిపోయారు. అయితే ఓ ఏడాది నుంచి పెద్దగా వలసలు నడవటం లేదు..వైసీపీలోకి ఏ టీడీపీ నాయకుడు వెళ్ళడం లేదు. ఇంకా రివర్స్ లో వైసీపీ నేతలే టీడీపీలోకి వచ్చే పరిస్తితి కనిపిస్తోంది. ఇక ఇలాంటి తరుణంలో టీడీపీకి పెద్ద షాక్ ఇచ్చేలా సీనియర్ నాయకురాలు గల్లా అరుణకుమారి స్టేట్మెంట్ ఉంది.గతంలో కాంగ్రెస్ పార్టీలో కీలకంగా పనిచేసిన అరుణ?తర్వాత తన కుమారుడు జయదేవ్ తో కలిసి టీడీపీలోకి వచ్చేశారు. ఇక జయదేవ్ వరుసపెట్టి రెండు సార్లు గుంటూరు ఎంపీగా గెలిచారు. అటు అరుణ 2014లో పోటీ చేసి ఓడిపోయి, తర్వాత పోటీకి దూరమయ్యారు. ఇక రాజకీయంగా టీడీపీలో ఉన్నారు. కానీ తాజాగా తను రాజకీయాలకు దూరమవుతున్నట్లు ప్రకటించారు. సరే దూరమైతే దూరమయ్యారు?కానీ ఆమె ఇక్కడ ఊహించని ట్విస్ట్ ఇచ్చింది..తన కుటుంబంలో ఉన్నవారు అనుచరులు ఏ పార్టీలో భవిష్యత్ ఉంటుందో, ఆ పార్టీలోకి వెళ్లొచ్చని అన్నారు. అంటే పరోక్షంగా టీడీపీని వదిలి వెళ్లొచ్చని చెప్పారని అర్థం చేసుకోవచ్చు. ఇక అరుణ మాటలు చూస్తుంటే త్వరలోనే జయదేవ్ సైతం టీడీపీకి గుడ్ బై చెప్పేస్తారని కథనాలు వస్తున్నాయి. చూడాలి మరి గల్లా ఫ్యామిలీ..బాబుకు హ్యాండ్ ఇస్తుందో లేదో.

# గగన్ యాన్ కు ఇస్రో ఏర్పాట్లు



నెల్లూరు, జూన్ 26, ఇస్రో మరో చరిత్రాత్మక ప్రయోగానికి సిద్ధమవుతోంది. తొలిసారి మానవసహిత అంతరిక్ష యాత్ర గగన్‌యాన్‌కు అన్ని ఏర్పాట్లు చేస్తోంది. ఈ ఏడాది ఆగస్టు చివరి నాటికి అబార్ట్ మిషన్ నిర్వహించనుంది. ఇస్రో ఛైర్మన్ సోమనాథ్ వెల్లడించారు. శ్రీహరికోట వద్ద టెస్ట్ వెహికిల్ సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. క్రూ మోడల్, క్రూ ఎస్కేప్ సిస్టమ్ అసెంబ్లింగ్ పనులు ఇప్పటికే మొదలయ్యాయని వివరించారు. గగన్‌యాన్ యాత్రకు అబార్ట్ మిషన్ చాలా కీలకం. ఇందుకోసం మేం ప్రత్యేకంగా ఓ రాకెట్ తయారు చేశాం. అదే పరీక్షా వాహన్. ప్రస్తుతానికి ఇది శ్రీహరికోటలో ఉంది. క్రూ మోడల్, క్రూ ఎస్కేప్ సిస్టమ్‌ని దీనికి అసెంబుల్ చేస్తున్నారు. ఈ నెలాఖరికి ఫంక్షనల్ టెస్టింగ్‌కి అది రెడీ అయిపోతుంది. వైబ్రేషన్ టెస్టింగ్ కూడా చేస్తాం. ఆగస్టు నెలాఖరుకి అబార్టెడ్ మిషన్‌ని లాంఛ్ చేస్తాం. ఆ తరవాత విభిన్న అబార్ట్ కండీషన్లలో మిషన్‌ని రిపీట్ చేస్తాం"త్వరలోనే మానవరహిత మిషన్‌ని కూడా నిర్వహిస్తామని సోమనాథ్ వెల్లడించారు. దాన్ని కక్ష్యలోకి ప్రవేశ పెట్టిన తరవాత తిరిగి ఇక్కడ ల్యాండ్ అవ్వాలని అన్నారు. అయితే...ప్రస్తుతం మానవసహిత మిషన్‌కి మాత్రం చాలా సవాళ్లున్నాయని చెప్పారు. "గగన్‌యాన్ ప్రాజెక్ట్‌లో క్రూ మెంబర్స్ సేఫ్టీ అనేదే చాలా కీలకమైన విషయం. అదే పెద్ద సవాలు కూడా. ఇందుకోసమే మేం చాలా జాగ్రత్తలు తీసుకుంటున్నాం. క్రూ ఎస్కేప్ సిస్టమ్ డెవలప్ చేశాం. ఎమర్జెన్సీలో రాకెట్‌లోని వాళ్లు సేఫ్‌గా బయటకు రావడానికి వీలవుతుంది. ఇలాంటి పరిస్థితి వచ్చినప్పుడు వెంటనే సిస్టమ్ అలెర్ట్ చేస్తుంది. ప్రపల్షన్ సిస్టమ్‌కి సిగ్నల్స్ అందుతాయి. క్రూ వెంటనే అక్కడి నుంచి బయటకు వచ్చేందుకు ఏర్పాట్లు ఉంటాయి. ఈ సిస్టమ్ పక్కాగా పని చేస్తుందా లేదా అన్నది టెస్ట్ చేయాలి. అన్నింటికీ ప్రిపేర్ అయిన తరవాతే మిషన్ మొదలు పెడతాం"ఇస్రో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన చంద్రయాన్-3 ప్రయోగానికి సంబంధించి ఏర్పాట్లు చురుగ్గా సాగుతున్నాయి. ల్యాండర్, రోవర్, ఉపగ్రహానికి సంబంధించిన ఫొటోలను ఇస్రో ఇటీవలే విడుల చేసింది. జులై-12న ఈ ప్రయోగం చేపట్టాల్సి ఉంది. ఉమ్మడి నెల్లూరు జిల్లా శ్రీహరికోటలోని సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రం నుండి జులై-12న చంద్రయాన్-3 మిషన్ ప్రయోగిస్తారు. జియోసింక్రనస్ శాటిలైట్ లాంచ్ వెహికల్ ఊఖఒ- ఓని ఎఎఎ నుండి చంద్రయాన్-3 మిషన్ ను అంతరిక్షంలోకి ప్రయోగిస్తారు. భూమిపై కాకుండా మరో ప్రదేశంలో తన వాహనాన్ని సాఫ్ట్ ల్యాండింగ్ చేసే సామర్థ్యాన్ని పొందడమే ఈ మిషన్ ఉద్దేశం. చంద్రయాన్-3లో స్వదేశీ ల్యాండర్ మాడ్యూల్ , ప్రొపల్షన్ మాడ్యూల్ తో పాటు రోవర్ ఉంటాయి. ఇది గ్రహాంతర మిషన్ లకు అవసరమైన కొత్త సాంకేతికతలను అభివృద్ధి చేస్తుంది. ల్యాండర్ మాడ్యూల్ కు నిర్ణీత ప్రదేశంలో రోవర్ ను సాఫ్ట్ ల్యాండింగ్ చేసే సామర్థ్యం ఉంటుంది.

## ఎలక్ట్రికల్ షాపు లో అగ్ని ప్రమాదం

నిడదవోలు తూర్పుగోదావరి జిల్లా నిడదవోలులో గోదావరి ఎలక్ట్రికల్ షాపులో ఘోర అగ్నిప్రమాదం జరిగింది. సోమవారం రాత్రి సుమారు ఒంటిగంటకు మంటలు ఎగిసిపడ్డాయి. ఫైర్ సిబ్బంది మంటలను అదుపు చేసారు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణం కావచ్చని అనుమానిస్తున్నారు. సుమారు 40 లక్షల రూపాయల ఆస్తి నష్టం జరిగింది.

## తెలంగాణలో పాఠశాలలకు సెలవు!

హైదరాబాద్, జూన్ 26, (న్యూస్ పల్స్)తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సోమవారం పాఠశాలల బంద్‌కు అఖిల భారత విద్యార్థి సంఘం (ఏబీవీపీ) ప్రశాంతంగా ముగిసింది. ప్రభుత్వ పాఠశాలలను నిర్వీర్యం చేస్తూ ప్రయివేటు, కార్పొరేట్ శక్తులను ప్రోత్సహిస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వ విధానాన్ని నిరసిస్తూ నేడు రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలల బంద్‌కు పిలుపునిచ్చింది. 'మన ఊరు మన బడి' పేరుతో ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తామనన్న రాష్ట్ర ప్రభుత్వం ఆచరణలో విఫలమైందన్నారు. కొత్త విద్యాసంవత్సరం ప్రారంభమై 20 రోజులు కావస్తున్నా పాఠశాలలకు పుస్తకాలు, యూనిఫారాలు ఇంకా అందలేదన్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజులు, డొనేషన్లు, పుస్తకాలు, యూనిఫాంల పేరుతో భారీగా డబ్బులు వసూలు చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజుల నియంత్రణ, ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలని కోరుతూ బంద్‌కు పిలుపునిస్తున్నట్లు ఏబీవీపీ రాష్ట్ర కార్యదర్శి చింతకాయల ఝాన్సీ తెలిపారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 15 వేల ఉపాధ్యాయ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. డీఎస్సీ, ఎంఈవో పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేయాలని కోరారు. ప్రైవేటు పాఠశాలల్లో సరైన ఫీజుల అమలుకు ఫీజు నియంత్రణ కమిటీ వేయాలని డిమాండ్ చేశారు. ఈ రోజు జరిగే రాష్ట్ర వ్యాప్త పాఠశాలల సమ్మెకు విద్యార్థులు, తల్లిదండ్రులు మద్దతు ఇవ్వాలని ఈ సందర్భంగా కోరారు

## రైతుల ఖాతాల్లోకి డబ్బులు



హైదరాబాద్, జూన్ 26, (న్యూస్ పల్స్)అన్నదాతలకు ప్రతి సీజన్‌లో అందిస్తున్న పంట పెట్టుబడి సాయం తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసింది. వానాకాలం సీజన్‌కు సంబంధించి రైతు బంధు సాయాన్ని జూన్ 26 నుంచి రైతుల ఖాతాల్లో జమ చేస్తోంది. ఇక.. ఈ ఏడాది 70 లక్షల మంది రైతులకు రైతుబంధు అందనున్నట్లు కేసీఆర్ సర్కార్ తెలిపింది. గతేడాది కంటే 5 లక్షలమంది కొత్త లబ్దిదారులు పెరగనున్నట్లు వెల్లడించింది. అలాగే.. లక్షా 50 వేల మంది పోడు భూముల రైతులకు చెందిన సుమారు 4 లక్షల ఎకరాలకు కూడా రైతుబంధు జమ కానున్నట్లు తెలంగాణ ప్రభుత్వం ప్రకటించింది. ఈ వానాకాలం సీజన్‌లో మొత్తం 7,720 కోట్ల నిధులు రైతుల ఖాతాల్లో జమ కానున్నట్లు తెలుస్తోంది. అయితే.. ఈ ఏడాది లబ్దిదారులు పెరగటంతో గతంలోకన్నా ప్రభుత్వంపై సుమారు 300 కోట్ల అదనపు భారం పడనుంది. 11వ విడతతో రైతుల ఖాతాల్లో ఇప్పటివరకు జమ అయిన రైతు బంధు నిధులు 72వేల 910 కోట్లకు చేరనున్నాయి. కోటి 54 లక్షల ఎకరాలకు సాయం అందుతోందని తెలంగాణ ప్రభుత్వం వెల్లడించింది.వానాకాలం రైతుబంధు నిధులు విడుదల చేస్తున్న నేపథ్యంలో తెలంగాణ రైతాంగం పక్షాన సీఎం కేసీఆర్‌కు ధన్యవాదాలు తెలిపారు వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి. గతంలో మాదిరిగానే ఎకరాల వారీగా రైతుల ఖాతాల్లో రైతు బంధు డబ్బులు జమ అవుతున్నాయన్నారు. ఈ సారి కొత్తగా రైతుబంధు సాయం తీసుకోనున్న రైతులు.. బ్యాంకు అకౌంటు వివరాలతో.. స్థానిక వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదించాలని సూచించారు. ఈ సందర్భంగా.. దేశంలో ఏడాదికి ఎకరాకు 10 వేలు సాయం అందిస్తున్న ఏకైక రాష్ట్రంగా తెలంగాణ చరిత్ర సృష్టిస్తోందన్నారు. రైతులు, వ్యవసాయం పట్ల సీఎం కేసీఆర్‌కు ఉన్న ఆప్యాయతకు.. రైతుబంధు, రైతుభీమా, 24 గంటల ఉచిత కరెంట్, సాగునీటి సరఫరానే నిదర్శనాలని గుర్తు చేశారు నిరంజన్‌రెడ్డి. కాళేశ్వరంతో ఒక్క ఎకరా సాగులోకి రాలేదని విమర్శలు చేస్తున్న విపక్షాలు.. తమిళనాడు, కర్ణాటక, కేరళ రాష్ట్రాలు బియ్యం సరఫరా చేయాలని ప్రభుత్వానికి రాసిన లేఖలు చూసి కళ్లు తెరవాలన్నారు. బియ్యం సరఫరాపై కేంద్రం చేతులు ఎత్తేస్తే పొరుగు రాష్ట్రాలు తెలంగాణ వైపు చూస్తున్నాయని చెప్పారు. ఎన్ని ఇబ్బందులు ఎదురైనా రైతుల సంక్షేమమే ధ్యేయంగా సీఎం కేసీఆర్ పథకాలను కొనసాగిస్తున్నారని తెలిపారు. ఖర్చు ఎంతయినా రైతు నష్టపోకూడదన్నదే కేసీఆర్ ఆలోచన అన్నారు మంత్రి నిరంజన్‌రెడ్డి.మొత్తంగా? ఆలస్యంగా తొలకరి జల్లులు మొదలు కావడంతో రైతులు వ్యవసాయ పనులు ముమ్మరం చేస్తున్నారు.

## ప్రేమ పేరుతో వల...

బెంగళూరు, జూన్ 26, (న్యూస్ పల్స్)ఈరోజుల్లో ఎవరిని నమ్మడానికి వీలు లేదు.. ఆ మాటకొస్తే మన నీడను కూడా నమ్మడానికి వీలు లేదు.. ప్రేమ పేరుతో చాలా మంది మోసపోతున్నారు.. కిలాడీలు ప్రేమ పేరుతో వల వేసి సమయం దొరికితే అసలు రంగు బయటపెడుతూ దారుణంగా మోసం చేస్తున్న ఘటనలు ఈ మధ్య ఎక్కువగా జరుగుతున్నాయి..తాజాగా మరో ఘటన వెలుగు చూసింది.. ఓ మహిళ ప్రేమ పేరుతో దగ్గరయ్యింది.. పార్టీ పేరుతో పిలిచింది.. నమ్మి వెళ్తే నట్టేట ముంచింది. ఉన్నదంతా లాగేసుకుంది. పైగా చిత్రహింసలు పెట్టింది. ప్రియురాలు ఇచ్చిన ట్విస్ట్‌కు ఇప్పుడు షాక్ అవుతున్నాడు ఓ యువకుడు.. కర్నాటకలోని బెంగళూరులో వెలుగు చూసింది..బెంగళూరులో ఓ ప్రైవేట్ కంపెనీలో పని చేస్తున్న 32 ఏళ్ల సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ విజయ్, భావనా రెడ్డి ఇద్దరూ ప్రేమించుకున్నారు.అయితే, చిక్‌బల్లాపూర్ జిల్లా నందిహిల్స్ సమీపంలోని ఓ రిసార్ట్‌కు వెళ్దామంటూ విజయ్‌ను భావన తీసుకెళ్లింది. అయితే, ప్రియురాలే కదా పిలిచింది అని నమ్మి వెళ్లిన విజయ్‌కి అక్కడ మైండ్ బ్లాంక్ ట్విస్ట్ ఎదురైంది. భావన మరో ఐదుగురు వ్యక్తులతో కలిసి విజయ్‌ను రిసార్ట్‌లోనే కిడ్నాప్ చేసింది. మూడు రోజుల పాటు గదిలో బందించి డబ్బులు వసూలు చేసింది.. అంతటితో ఆగకుండా అతన్ని నానా హింసలు పెట్టింది.. అతడికి అందం వల వేసి చుక్కలు చూపించింది.. ఇక అడ్డంగా బుక్కయ్యాడు..ఇక చేసేదేమి లేకపోవడంతో ఉన్నది మొత్తం ఇచ్చుకున్నాడు.. అతని నుంచి దాదాపు రూ. 21 లక్షలు వివిధ ఖాతాల్లోకి బదిలీ చేయించింది. విజయ్ కారు, రెండు ల్యాప్‌టాప్‌లు, మొబైల్ ఫోన్లు, బంగారు గొలుసును కూడా దోచుకున్నారు. ఆ తరువాత ఏదోలా వారి చెరనుంచి తప్పించుకుని పోలీసులను ఆశ్రాయించారు.. ఇక రంగంలోకి దిగిన పోలుసులు కిలాడిని అదుపులోకి తీసుకున్నారు? జరిగిన విషయాన్ని పోలీసులకు చెప్పాడు.. అతని వివరాల మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు ఆమె నుంచి డబ్బులను వసూల్ చేశారు..కొన్ని సెక్షన్ ల కింద కేసు నమోదు చేసి అరెస్ట్ చేశారు..

# ప్రశాంతంగా ప్రారంభమైన ఎంసెట్ కౌన్సెలింగ్

హైదరాబాద్, జూన్ 26, (న్యూస్ పల్స్)తెలంగాణలో ఎంసెట్-2023 ప్రవేశాల కౌన్సెలింగ్ సోమవారం ప్రారంభమైంది. అభ్యర్థులు జూన్ 26 నుంచి జులై 5 వరకు నిర్ణీత ఫీజు చెల్లించి సర్టిఫికెట్ వెరిఫికేషన్ కోసం స్లాట్ బుకింగ్ చేసుకోవాల్సి ఉంటుంది. అభ్యర్థులు ప్రాసెసింగ్ ఫీజు కింద రూ.1200 చెల్లించాల్సి ఉంటుంది. ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు రూ.600 చెల్లిస్తే సరిపోతుంది. అభ్యర్థులకు జూన్ 28 నుంచి ధ్రువపత్రాల పరిశీలన నిర్వహించనున్నారు. ఇది పూర్తయినవారు అభ్యర్థులు 28 నుంచి జులై 8 వరకు కళాశాలల్లో సీట్ల ఎంపికపై ఐచ్ఛికాలను (వెబ్ ఆప్షన్లు) నమోదు చేసుకోవాల్సి ఉంటుందిప్రకటించిన షెడ్యూలు ప్రకారం జూన్ 26 నుంచి జులై 19 మొదటివిడత కౌన్సెలింగ్ నిర్వహించనున్నారు. తర్వాత జులై 21 నుంచి 31 వరకు రెండో విడత కౌన్సెలింగ్ నిర్వహించనున్నారు. ఇక చివరగా మిగిలిన సీట్ల భర్తీకి ఆగస్టు 2 నుంచి 9 వరకు చివరి విడత కౌన్సెలింగ్ నిర్వహిస్తారు. అదేవిధంగా స్పాట్ అడ్మిషన్లకు సంబంధించిన మార్గదర్శకాలను ఆగస్టు 8న విడుదల చేయనున్నారు.

మొదటి విడత కౌన్సెలింగ్ షెడ్యూలు ఇలా..

జూన్ 26 - జులై 5 వరకు: ఆన్‌లైన్‌లో బేసిక్ ఇన్ఫర్మేషన్ నింపాలి. ప్రాసెసింగ్ ఫీజు చెల్లించి, స్లాట్ బుక్ చేసుకోవాలి. సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కు సంబంధించి తేదీ, సమయం ఎంచుకోవాల్సి ఉంటుంది.

జూన్ 28 ? జులై 6: స్లాట్ బుక్ చేసుకున్న విద్యార్థులు ఈ తేదీల మధ్యలో సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కు హాజరు కావాల్సి ఉంటుంది.

జూన్ 28 ? జులై 8: సర్టిఫికెట్ వెరిఫికేషన్ పూర్తయిన విద్యార్థులు కోర్సులు, కాలేజీల ఆప్షన్స్ (వెబ్‌ఆప్షన్స్)ఎంచుకోవాల్సి ఉంటుంది.

జులై 8: ఆప్షన్స్‌ను ఫ్రీజింగ్ చేసుకోవాలి.

జులై 12: సీట్ల కేటాయింపు.

జులై 12 ? 19: సీట్లు పొందిన విద్యార్థులు ఈ తేదీల మధ్యలో ట్యూషన్ ఫీజు చెల్లించి, వెబ్ సైట్ ద్వారా సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాల్సి ఉంటుంది.

రెండో విడత కౌన్సెలింగ్ షెడ్యూలు ఇలా..

జులై 21 ? 22: ఆన్‌లైన్‌లో బేసిక్ ఇన్ఫర్మేషన్ నింపాలి. ప్రాసెసింగ్ ఫీజు చెల్లించి, స్లాట్ బుక్ చేసుకోవాలి. సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కు సంబంధించి తేదీ, సమయం ఎంచుకోవాల్సి ఉంటుంది(ఫస్ట్ ఫేజ్‌లో ఈ వివరాలు నింపని విద్యార్థులు మాత్రమే).

జులై 23: స్లాట్ బుక్ చేసుకున్న విద్యార్థులు ఈ తేదీల మధ్యలో సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కు హాజరు కావాల్సి ఉంటుంది.

జులై 21 ? జులై 24: సర్టిఫికెట్ వెరిఫికేషన్ పూర్తయిన విద్యార్థులు కోర్సులు, కాలేజీల ఆప్షన్స్ ఎంచుకోవాల్సి ఉంటుంది.

జులై 24: ఆప్షన్స్‌ను ఫ్రీజింగ్ చేసుకోవాలి.

జులై 28: సీట్ల కేటాయింపు

జులై 28 ? 31: సీట్లు పొందిన విద్యార్థులు ఈ తేదీల మధ్యలో ట్యూషన్ ఫీజు చెల్లించి, వెబ్ సైట్ ద్వారా సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాల్సి ఉంటుంది.

చివరి విడత కౌన్సెలింగ్ షెడ్యూలు ఇలా..

ఆగస్టు 2: ఆన్‌లైన్‌లో బేసిక్ ఇన్ఫర్మేషన్ నింపాలి. ప్రాసెసింగ్ ఫీజు చెల్లించి, స్లాట్ బుక్ చేసుకోవాలి. సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కు సంబంధించి తేదీ, సమయం ఎంచుకోవాల్సి ఉంటుంది(ఫస్ట్, సెకండ్ ఫేజ్‌లో ఈ వివరాలు నింపని విద్యార్థులు మాత్రమే).

ఆగస్టు 3: స్లాట్ బుక్ చేసుకున్న విద్యార్థులు ఈ తేదీల మధ్యలో సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కు హాజరు కావాల్సి ఉంటుంది.

ఆగస్టు 2: ఆగస్టు 4 ? సర్టిఫికెట్ వెరిఫికేషన్ పూర్తయిన విద్యార్థులు కోర్సులు, కాలేజీల ఆప్షన్స్ ఎంచుకోవాల్సి ఉంటుంది.

ఆగస్టు 4: ఆప్షన్స్‌ను ఫ్రీజింగ్ చేసుకోవాలి.

ఆగస్టు 7: సీట్ల కేటాయింపు.

ఆగస్టు 7 ? ఆగస్టు 9: సీట్లు పొందిన విద్యార్థులు ఈ తేదీల మధ్యలో ట్యూషన్ ఫీజు చెల్లించి, వెబ్ సైట్ ద్వారా సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాల్సి ఉంటుంది.

స్పాట్ ప్రవేశాలు...

స్పాట్ అడ్మిషన్లకు సంబంధించిన వివరాలను ఆగస్టు 8 నుంచి వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచనున్నారు.ఈ ఏడాది నిర్వహించిన ఎంసెట్ ఇంజినీరింగ్ పరీక్షకు 1,95,275 మంది హాజరుకాగా.. అగ్రికల్చర్ అండ్ ఫార్మసీ పరీక్షకు 1,06,514 మంది విద్యార్థులు హాజరయ్యారు. వీరిలో అగ్రికల్చర్ ఢ ఫార్మా విభాగంలో 91,935 మంది విద్యార్థులు అర్హత సాధించారు. ఇంజినీరింగ్ విభాగంలో మొత్తం 1,57,879 మంది విద్యార్థులు అర్హత సాధించారు.

ఎంసెట్ ఇంజినీరింగ్ విభాగం వివరాలు...

| | |
|---|---|
| పరీక్షలకు దరఖాస్తు చేసిన తెలంగాణ విద్యార్థులు | 1,53,890 |
| పరీక్షలకు దరఖాస్తు చేసిన ఏపీ విద్యార్థులు | 51,461 |
| పరీక్షకు హాజరైన విద్యార్థులు | 1,95,275 |
| ఉత్తీర్ణత సాధించినవారు | 1,57,879 |
| ఉత్తీర్ణత శాతం | 80% |
| బాలురు ఉత్తీర్ణత శాతం | 79% |
| బాలికల ఉత్తీర్ణత శాతం | 82% |

అగ్రికల్చర్, ఫార్మా స్ట్రీమ్ వివరాలు..

| | |
|---|---|
| పరీక్షలకు దరఖాస్తు చేసిన తెలంగాణ విద్యార్థులు | 94,589 |
| పరీక్షలకు దరఖాస్తు చేసిన ఏపీ విద్యార్థులు | 20,743 |
| పరీక్షకు హాజరైన విద్యార్థులు | 1,01,544 |
| ఉత్తీర్ణత సాధించినవారు | 91,935 |
| ఉత్తీర్ణత శాతం | 86% |
| బాలుర ఉత్తీర్ణత శాతం | 84% |
| బాలికల ఉత్తీర్ణత శాతం | 87% |

మే 10, 11 తేదీల్లో ఎంసెట్ అగ్రికల్చర్ అండ్ మెడికల్ స్ట్రీమ్ పరీక్ష; మే 12 నుంచి 14 వరకు ఆరు విడతల్లో ఎంసెట్ ఇంజినీరింగ్ స్ట్రీమ్ పరీక్షలను నిర్వహించిన విషయం తెలిసిందే.

## చైనా ట్రిప్‌కు రెండు విమానాలు తీసుకెళ్లిన న్యూజిలాండ్ ప్రధాని



వెల్లింగ్టన్: న్యూజిలాండ్ ప్రధాని క్రిస్ హిప్కిన్స్ఆదివారం చైనా పర్యటనకు వెళ్లారు. వాణిజ్యం, దౌత్య సంబంధాల బలోపేతం కోసం ఆ ట్రిప్ చేపట్టారు. అయితే వైమానిక దళానికి చెందిన రెండు విమానాలను ఆయన తీసుకెళ్లడం చర్చనీయాంశమైంది. ఎయిర్ ఫోర్స్ బోయింగ్ 757 విమానాన్ని బ్యాకప్‌గా ప్రధాని తీసుకువెళ్లినట్లు తెలుస్తోంది. కంపెనీ ప్రతినిధులతో ఆయన చైనా ట్రిప్‌కు వెళ్లారు. అయితే ముందు వెళ్లిన విమానానికి ఏదైనా సాంకేతిక సమస్య వస్తే మరో విమానాన్ని వాడుకోవచ్చు అన్న ఉద్దేశంతో బ్యాకప్ విమానాన్ని తీసుకువెళ్లారు. పిలిప్పీన్స్‌లోని మనీలా వరకు ఆ బ్యాకప్ విమానం వెళ్లింది.చైనా పర్యటకు న్యూజిలాండ్ అధిక ప్రాధాన్యత ఇస్తోంది. అయితే ఆ రెండు దేశాల మధ్య చాలా దూరం ఉన్న కారణంగా కూడా రెండు విమానాలను తీసుకువెళ్లినట్లు భావిస్తున్నారు. బోయింగ్ 757 విమానాలు 30 ఏళ్ల క్రితం నాటివని, అవి చివరి దశలో ఉన్నాయని, అయితే 2028 నుంచి 2030 మధ్య కాలంలో ఆ విమానాలను మార్చే అవకాశం ఉంటుందని న్యూజిలాండ్ ప్రధాని కార్యాలయం పేర్కొన్నది. ప్రతిపక్ష పార్టీలు మాత్రం ప్రధాని వైఖరిని ఖండిస్తున్నాయి. ప్రధాని చర్యలు పర్యావరణ సమస్యలకు దారి తీస్తున్నట్లు ప్రతిపక్షాలు ఆరోపించాయి.

## దళిత బంధు లో ఎస్సీ ఉపకులాలకు 40 శాతం కేటాయించాలి

### ఎస్సీ ఉపకులాల హక్కుల పోరాట సమితి నేతలు జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం

జగిత్యాల ఎస్సీ ఉపకులాల హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షులు బైరి వెంకటేశం ఆదేశాల మేరకు ఎస్సీ ఉపకులాలకు దళిత బందు పథకంలో 40 శాతం కేటాయించాలని డిమాండ్ చేస్తూ సోమవారం రోజున జగిత్యాల జిల్లాలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్యాల శ్రీనివాస్ గోసంగి, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షులు కొండ్లేపు అర్జున్ మోచి ఆధ్వర్యంలో ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కి వినతిపత్రం ఇచ్చారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ దళితబందు మొదటి విడతలో 59 దళితులలో రెండు కులాలకే న్యాయం జరిగింది తప్ప మిగతా అత్యంత వెనుకబడిన మోచి, హోలియదాసరి, చిందు, డక్కలి, మాష్టిన్, గోసంగి, మాలజంగం, మాలదాసరి, బైండ్ల, మాదసికురువ, గోసంగి, సమగర, బేడ బుడ్గ జంగం, మాంగ్, మహర్, మిత అయ్యాల్వర్ తదితర 57 ఉపకులాలకు ఒక్కశాతం కూడా అందలేదని తీవ్ర అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేసారు. ప్రస్తుతం అమలుచేస్తున్న రెండవ విడత దళిత బంధు లో ఉపకులాలకు ప్రతి నియోజకవర్గం లో 40 శాతం కేటాయించి ఈ కులాలను ఆదుకోవాలని ప్రభుత్వనికి విజ్ఞప్తి చేస్తూ సమస్య పరిష్కరించని పక్షంలో ఎస్సీ ఉపకులాల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో 57 దళిత కులాలందరమూ పెద్దఎత్తున ఉద్యమిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఉపకులాల నాయకులు తదితరులు పాల్గొన్నారు...

## ఆకస్మిక వరదలకు మూసుకుపోయిన కులూ రహదారి

సిమ్లా, మండి: భారీ వర్షాల కారణంగా ఆకస్మిక వరదలు రావడంతోపాటు కొండ చరియలు విరిగిపడడంతో హిమాచల్ ప్రదేశ్‌లోని పండో-కులూ రహదారిపైని అవుత్ సమీపంలోనిల్నాలా వద్ద ఆదివారం సాయంత్రం నుంచి వందలాది వాహనాలు నిలిచిపోయాయి. రోడ్డు పునరుద్ధరణ పనులు చురుకుగా సాగుతున్నాయని, రోడ్డుపై పడిఉన్న భారీసైజు రాళ్లను పగలగొట్టడానికి పులుడు పదార్థాలను ఉపయోగిస్తున్నట్లు మండి పాలనా మంత్రాంగానికి చెందిన అధికారులు సోమవారం తెలిపారు. చండీగఢ్ నుంచి మనాలీని కలిపే 21వ నంబర్ జాతీయ రహదారిపైన వాహనాల రాకపోకలను పునరుద్ధరించడానికి మరో ఏడు, ఎనిమిది గంటలు పడుతుందని అధికారులు వివరించారు.రోడ్డు తిరిగి తెరిచేవరకు మండి వైపు వాహనదారులు ఎవరూ వెళ్లరాదని అధికారులు ఆదేశించారు. ట్రాఫిక్ జామ్‌లో ఆదివారం సాయంత్రం నుంచి చిక్కుకుని ఉన్నామని, అవుత్ వద్ద ఆరు మైళ్ల వరకు రోడ్డుకు ఇరువైపులా వందలాది వాహనాలు నిలిచిపోయాయని చండీగఢ్ నుంచి మండి వెళుతున్న ప్రశాంత్ అనే వాహనదారుడు తెలియచేశారు.కంగ్ర, మండి, సిర్మూర్ జిల్లాలలోని అనేక ప్రాంతాలలో ఒక మోస్తరు నుంచి భారీ వర్షాలు పడుతున్నాయి. ధర్మశాల, కటూల, గోహర్, మండి, పంటా సాహిబ్, పలంపూర్‌లో భారీ వర్షాలు పడ్డాయి. జూన్ 27చ 28 తేదీలలో ఉరుములు, మెరుపులతో భారీ వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది.



## పశుపతినాథ్ గుడిలో మాయమైన 10 కిలోల బంగారం

కాఠ్‌మాండూ, జూన్ 26: నేపాల్‌లోని ప్రముఖ హిందూ దేవాలయమైన పశుపతినాథ్ ఆలయంలో 10 కిలోల బంగారం మాయమైంది. దీంతో రంగంలోకి దిగిన అ దేశ అవినీతి నిరోధక శాఖ అధికారులు ఆలయాన్ని తమ ఆధీనంలోకి తీసుకుని తనిఖీలు నిర్వహించారు. దీంతో ఆదివారం కొన్ని గంటల పాటు ఆలయంలో దర్శనాలను ఆపేశారు.గత ఏడాది మహా శివరాత్రి సమయంలో శివ లింగానికి 103 కిలోల బంగారంతో జలహరి అనే ఆభరణాన్ని అలంకరించారు. జలహరి నాణ్యత, బరువుపై కూడా పలు ఆరోపణలు రావడంతో దీనిని కూడా పరిశీలిస్తున్నట్టు అవినీతి నిరోధక శాఖ అధికారులు తెలిపారు.



# వన్డే క్రికెట్ చరిత్రలో అత్యధిక మ్యాచ్‌లు ఓడిపోయిన జట్టేదో తెలుసా? అసలు ఊహించలేరు..




వన్డే క్రికెట్ చరిత్రలో అత్యధిక మ్యాచ్‌లు ఆడిన జట్టుగా టీమిండియా రికార్డు సృష్టించింది. భారత జట్టు ఇప్పటి వరకు 1029 మ్యాచ్‌లు ఆడింది. విశేషమేమిటంటే..వన్డే క్రికెట్‌లో భారత్ మినహా మరే ఇతర జట్టు 1000 మ్యాచ్‌లు ఆడలేదు. 978 వన్డేలతో ఆస్ట్రేలియా రెండో స్థానంలో ఉండగా, పాకిస్థాన్ (953) మూడో స్థానంలో ఉంది. ఇక్కడ అత్యధిక మ్యాచ్ లు ఆడిన భారత జట్టు ఓటమిలోనూ అగ్రస్థానంలో నిలవడం గమనార్హం. మరి ఈ జాబితాలో ఏ జట్టు ఏ స్థానంలో ఉందో తెలుసుకుందాం రండి.వన్డే క్రికెట్‌లో టీమిండియా ఇప్పటివరకు 1029 మ్యాచ్‌లు ఆడింది. ఇందులో 539 మ్యాచ్‌లు గెలిచింది. అలాగే 438 మ్యాచ్‌ల్లో ఓడిపోయింది. అంటే వన్డే క్రికెట్ చరిత్రలో అత్యధిక మ్యాచ్‌ల్లో ఓడిన జట్లలో టీమిండియాదే అగ్రస్థానం.వన్డే క్రికెట్‌లో 889 మ్యాచ్‌లు ఆడిన శ్రీలంక జట్టు కేవలం 403 మ్యాచ్‌ల్లో మాత్రమే విజయం సాధించింది.441 మ్యాచ్‌ల్లో ఓడి ఈ జాబితాలో 2వ స్థానంలో ఉంది.పాకిస్థాన్ జట్టు వన్డే క్రికెట్‌లో మొత్తం 953 మ్యాచ్‌లు ఆడింది. 503 మ్యాచ్‌లు గెలవగా.. 421 మ్యాచ్‌ల్లో ఓడిపోయింది.ఒకప్పుడు క్రికెట్ ప్రపంచాన్ని శాసించిన కరీబియన్ వన్డే క్రికెట్‌లో మొత్తం 860 మ్యాచ్‌లు ఆడింది. అందులో 416 మ్యాచ్‌ల్లో గెలిస్తే..404 మ్యాచ్‌ల్లో ఓడిపోయింది.562 వన్డే మ్యాచ్‌ల్లో జింబాబ్వే జట్టు 149 మ్యాచ్‌ల్లో మాత్రమే విజయం సాధించింది. 392 మ్యాచ్‌ల్లో ఓడిపోయింది.వన్డే క్రికెట్‌లో 804 మ్యాచ్‌లు ఆడిన న్యూజిలాండ్ 369 మ్యాచ్‌లు గెలిచి 386 మ్యాచ్‌ల్లో ఓడింది.వన్డే క్రికెట్‌లో మొత్తం 978 మ్యాచ్‌లు ఆడిన ఆస్ట్రేలియా 594 మ్యాచ్‌ల్లో విజయం సాధించింది. కాగా, 341 మ్యాచ్‌ల్లో ఓడిపోయింది.412 వన్డే మ్యాచ్‌లు ఆడిన బంగ్లాదేశ్ జట్టు 252 మ్యాచ్‌ల్లో ఓడిపోయింది. కేవలం 151 మ్యాచ్‌ల్లో మాత్రమే విజయం సాధించింది.దక్షిణాఫ్రికా 654 వన్డే మ్యాచ్‌ల్లో 399 మ్యాచ్‌లు గెలిచింది. అలాగే 228 మ్యాచ్‌ల్లో ఓడిపోయింది.

# జింబాబ్వే చేతిలో ఓటమి ఎఫెక్ట్.. వెస్టిండీస్ వైస్ కెప్టెన్‌పై వేటు



వరల్డ్‌కప్ క్వాలిఫయర్స్ 2023 గ్రూప్ దశ మ్యాచ్‌లో జింబాబ్వే చేతిలో ఘోర పరాభవాన్ని ఎదుర్కొన్న టూ టైమ్ వరల్డ్ ఛాంపియన్ వెస్టిండీస్ దిద్దుబాటు చర్యలు మొదలుపెట్టింది.నెదర్లాండ్స్‌తో జరిగే కీలక మ్యాచ్‌కు ఏకంగా వైస్ కెప్టెన్ రోవ్‌మన్ పావెల్‌నే దూరం పెట్టింది. అతనితో పాటు గత మ్యాచ్‌లో హాఫ్ సెంచరీ చేసిన ఆల్‌రౌండర్ కైల్ మేయర్స్‌ను కూడా పక్కన పెట్టింది.రోవ్‌మన్ పావెల్ గత కొన్ని మ్యాచ్‌లుగా చెత్త ప్రదర్శన చేస్తున్న నేపథ్యంలో అతనిపై వేటు వేసినట్లు? తెలుస్తోంది. నెదర్లాండ్స్‌తో మ్యాచ్‌కు పావెల్ స్థానంలో రొమారియో షెపర్డ్, కైల్‌మేయర్స్ స్థానంలో షమారా బ్రూక్స్‌ను తుది జట్టుకు ఎంపిక చేసింది. ఈ మ్యాచ్‌లో టాస్ ఓడిన వెస్టిండీస్ తొలుత బ్యాటింగ్ చేస్తుంది. ఆ జట్టు 8 ఓవర్లు ముగిసే సమయానికి వికెట్ నష్టపోకుండా 44 పరుగులు చేసింది. బ్రాండన్ కింగ్ (16), జాన్సన్ ఛార్లెస్ (27) క్రీజ్‌లో ఉన్నారు.కాగా, విండీస్ ఇదివరకే సూపర్ సిక్స్‌కు చేరినా నెదర్లాండ్స్‌పై గెలుపు తదుపరి దశలో ఆ జట్టుకు కీలకం కానున్న నేపథ్యంలో విండీస్ మేనేజ్‌మెంట్ కీలక ఆటగాడిని తప్పించినట్లు తెలుస్తోంది. నెదర్లాండ్స్‌తో మ్యాచ్‌లో విండీస్ గెలిస్తే రెండు పాయింట్లు ఖాతాలో పెట్టుకుని సూపర్ సిక్స్‌కు చేరుతుంది. ఫైనల్‌కు చేరే క్రమంలో ఈ పాయింట్లు ఆ జట్టుకు చాలా కీలకం కానున్నాయి. మరోవైపు గ్రూప్-ఏలో టేబుల్ టాపర్‌గా ఉన్న జింబాబ్వే.. తమతో పాటు సూపర్ సిక్స్‌కు చేరుకున్న విండీస్, నెదర్లాండ్స్‌లపై విజయాలు సాధించినందున 4 పాయింట్లు ఖాతా పెట్టుకుని సూపర్ సిక్స్‌కు చేరింది.గ్రూప్-బి విషయానికొస్తే.. శ్రీలంక-స్కాట్లాండ్ మధ్య రేపు (జూన్ 27) జరుగబోయే మ్యాచ్ అనంతరం ఏ జట్టు 4 పాయింట్లతో సూపర్ సిక్స్‌కు చేరుతుందో తెలుస్తుంది. ఈ మ్యాచ్‌లో ఏ జట్టు గెలిస్తే ఆ జట్టు 4 పాయింట్లు, ఓడిన జట్టు 2 పాయింట్లతో సూపర్ సిక్స్‌కు చేరుకుంటాయి. సూపర్ సిక్స్ దశలో ఈ పాయింట్లు కలుపుకుని ఒక్కో జట్టు 3 మ్యాచ్‌లు ఆడిన అనంతరం ఏ జట్లు టాప్-2లో ఉంటాయో అవి ఫైనల్‌లో తలపడటంతో పాటు ఈ ఏడాది చివరల్లో భారత్ వేదికగా జరిగే వన్డే వరల్డ్‌కప్‌కు అర్హత సాధిస్తాయి.

# 'టెస్టుల్లో సూర్యకుమార్ పరిస్థితేంటి.. వన్డేలకు అర్ష్‌దీప్‌ను ఎందుకు తీసుకోలేదు?'

ఇంటర్నెట్ డెస్క్: డబ్ల్యూటీసీ ఫైనల్ ముగిసిన అనంతరం టీమ్‌ఇండియా .. దాదాపు నెలరోజుల విరామం తర్వాత విండీస్ పర్యటనతో తిరిగి మైదానంలోకి అడుగుపెట్టనుంది.ఈ పర్యటనలో వెస్టిండీస్‌తో భారత్ రెండు టెస్టులు, మూడు వన్డేలు, ఐదు టీ20లు ఆడనుంది. టెస్టులు, వన్డేలకు ఇటీవల సెలెక్షన్ కమిటీ జట్లను ప్రకటించింది. నిలకడగా రాణించలేకపోతున్న ఛెతేశ్వర్‌పై వేటు వేసిన సెలెక్టర్లు.. యువ ఆటగాళ్లయిన రుతురాజ్ గైక్వాడ్, యశస్వి జైస్వాల్‌లకు జట్టులో చోటు కల్పించారు. 30 ఏళ్ల బెంగాల్ పేసర్ ముఖేశ్‌కుమార్‌ను వన్డేలు, టెస్టులకు ఎంపిక చేశారు. అయితే, జట్టు ఎంపిక చేసిన తీరుపై సెలెక్షన్ కమిటీపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.బోర్డర్-గావస్కర్ ట్రోఫీలో అరంగేట్రం చేసి డబ్ల్యూటీసీ ఫైనల్‌కు స్టాండ్ బైగా ఉన్న సూర్యకుమార్ యాదవ్ కు సెలెక్టర్లు మొండిచేయి చూపారు. యువ పేసర్ అర్ష్‌దీప్ సింగ్ ను వన్డే జట్టులోకి తీసుకోలేదు. ఈ నేపథ్యంలో భారత సెలెక్టర్లపై టీమ్‌ఇండియా మాజీ ఓపెనర్ ఆకాశ్ చోప్రా విమర్శలు గుప్పించాడు. "సూర్యకుమార్ యాదవ్‌ను టెస్టులకు అడపాదడపా ఎంపిక చేయడంపై మీ విధానమేంటి? ఒకసారి ఎంపిక చేస్తారు.. మరోసారి తప్పిస్తారు. అతడు టెస్టు జట్టు పరిశీలనలో ఉన్నాడా లేదా?. అర్ష్‌దీప్ సింగ్‌ను వన్డేలకు ఎందుకు ఎంపిక చేయలేదు. అతడు ఫిట్‌గా లేడా?' అని ఆకాశ్ చోప్రా ప్రశ్నించాడు.త్వరలోనే టీమ్‌ఇండియా విండీస్‌కు బయల్దేరనుంది. జులై 12 నుంచి 24 వరకు రెండు టెస్టుల సిరీస్, జులై 27 నుంచి ఆగస్టు 01 వరకు మూడు వన్డేల సిరీస్, ఆగస్టు 03 నుంచి 13 వరకు ఐదు టీ20 సిరీస్ జరగనుంది. టీ20లకు ఇంకా జట్టును ప్రకటించలేదు.







# లేటు వయస్సులో రీ ఎంట్రీ ఇస్తానంటున్న భారత ఆటగాడు.. ఏకంగా విరాట్ కోహ్లి స్థానానికే!



టీమిండియా వెటరన్ క్రికెట్ కేదార్ జాదవ్ దాదాపు మూడేళ్ల నుంచి భారత జట్టుకు దూరంగా ఉన్నాడు. మహేంద్ర సింగ్ ధోనీ కెప్టెన్సీలో భారత జట్టులోకి ఎంట్రీ ఇచ్చిన జాదవ్..తన కెరీర్ ఆరంభంలో పర్వాలేదనిపించాడు. ఆ తర్వాత తన పేలవ ఫామ్ కారణంగా జట్టుకు దూరమయ్యాడు.ధోనీ ఆప్తమిత్రుడిగా గుర్తింపు తెచ్చుకున్న జాదవ్ ప్రస్తుతం దేశీవాళీ క్రికెట్‌లో అద్భుతంగా రాణిస్తున్నాడు. రంజీ సీజన్‌లో (2022-23) జాదవ్ అదరగొట్టాడు. 5 ఇన్నింగ్స్‌లలో 110.6 సగటుతో 553 పరుగులు సాధించాడు. అతడి ఇన్నింగ్స్‌లలో ఒక డబుల్ సెంచరీ, ఒక సెంచరీ ఉన్నాయి. అయితే ఈ ఏడాది ఐపీఎల్‌లో కూడా జాదవ్ ఆడాడు. ఆనూహ్యంగా ఆర్సీబీ తమ జట్టులో చేర్చుకుంది.ప్రస్తుతం జాదవ్ మహారాష్ట్ర ప్రీమియర్ లీగ్‌లో బీజీబీజీగా ఉన్నాడు. ఈ లీగ్‌లో కోలాపూర్ టస్కర్స్‌కు జాదవ్ ప్రాతినిధ్యం వహిస్తున్నాడు. తాజాగా ఓ ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో కేదార్ జాదవ్ భారత జట్టులోకి తన రీఎంట్రీపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. టీమిండియాలోకి రీ ఎంట్రీ ఇచ్చేందుకు సిద్దంగా ఉన్నానని, అందుకు తగ్గట్టు కష్టపడతున్నాని 38 ఏళ్ల జాదవ్ తెలిపాడు."ప్రస్తుతం నా ఆటతీరు పట్ల చాలా సంతోషంగా ఉన్నాను. నిలకడగా రాణించి కష్టపడితే ఫలితాలు వాటంతట అవే వస్తాయి. నేను భాగమైన ప్రతి టోర్నీలో మంచి ప్రదర్శన చేయడమే నా టార్గెట్. ఆ తర్వాత సెలక్టర్లు వారి నిర్ణయం తీసుకుంటారు. నేను ప్రస్తుతం ఫిట్‌గానే ఉన్నాను.నాకు టాపర్డర్‌లో బ్యాటింగ్ చేయాలని ఉంది. నేను మహారాష్ట్ర తరపున మూడో స్థానంలో బ్యాటింగ్ చేస్తాను. ముఖ్యంగా వైట్ బాల్ క్రికెట్‌లో అదే నాకు సరైన స్థానం. ఆ స్థానంలో బ్యాటింగ్ వస్తే నేను స్వేచ్ఛగా ఆడగలను'' అని హిందూస్తాన్ టైమ్స్‌కు ఇచ్చిన ఇంట ర్వ్యూలో జాదవ్ చెప్పుకొచ్చాడు. కాగా ప్రస్తుతం భారత జట్టులో విరాట్ కోహ్లి మూడో స్థానంలో బ్యాటింగ్‌కు వస్తున్న సంగతి తెలిసిందే. ఇక జాదవ్ చివరగా 2020లో భారత జట్టు తరపున ఆడాడు.

# మైఖేల్ జోర్డన్, రొనాల్డోల సంపాదనతో పోలిస్తే ఐపీఎల్‌లో క్రికెటర్లు సంపాదించేది ఎంత.. ఆడుకోనివ్వండి..!




వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ 2023 ఫైనల్లో టీమిండియా ఓటమికి ఐపీఎల్ (ఇండియన్ ప్రీమియర్ లీగ్) కారణమంటూ వస్తున్న విమర్శల నేపథ్యంలో విండీస్ దిగ్గజ క్రికెటర్ క్లైవ్ లాయిడ్ స్పందించాడు.ఈ విషయంలో లాయిడ్ ఐపీఎల్ ఆడే క్రికెటర్లకు మద్దతుగా నిలిచాడు. అంతర్జాతీయ వేదికపై క్రికెటర్లు విఫలం కావడాన్ని ఐపీఎల్‌తో ముడిపెట్టడం సమంజసంకాదని అన్నాడు.ఆటగాళ్లకు దేశం కంటే డబ్బే ముఖ్యమని అనే వాళ్లు అర్ధంపర్ధం లేని వ్యాఖ్యలు చేయడం మానుకోవాలని హితవు పలికాడు. ఆటగాళ్లు దాదాపు 10 నెలల పాటు దేశం తరఫున ఆడుతున్నారు.. అలాంటప్పుడు రెండు నెలల పాటు ఐపీఎల్ ఆడి నాలుగు డబ్బులు వెనకేసుకుంటే తప్పేంటని ప్రశ్నించాడు.మైఖేల్ జోర్డన్ లాంటి బాస్కెట్‌బాల్ ప్లేయర్లు.. రొనాల్డో, మెస్సీ లాంటి ఫుట్‌బాలర్‌లు మిలియన్ల కొద్ది డబ్బు సంపాదిస్తున్నప్పుడు, క్రికెటర్లు ఐపీఎల్ ఆడి డబ్బు సంపాదిస్తే తప్పేంటి అని ప్రశ్నించాడు. ప్రపంచవ్యాప్తంగా అందరు ఆటగాళ్లు పాల్గొనేలా ఐపీఎల్‌కు ప్రత్యేక విండోను ఏర్పాటు చేయాలని సూచించాడు. కాగా, క్లైయివ్ లాయిడ్ తొలి రెండు వన్డే ప్రపంచకప్‌లలో వెస్టిండీస్‌ను విజేతగా నిలిపిన కెప్టెన్ అన్న విషయం తెలిసిందే.

# వెస్టిండీస్‌తో టీ20 సిరీస్.. టీమిండియా కెప్టెన్‌గా హార్దిక్! రింకూ సింగ్ ఎంట్రీ




డబ్ల్యూటీసీ ఫైనల్లో ఓటమి పాలైన టీమిండియా ఇప్పుడు మరో విదేశీ పర్యటనకు సిద్ధమైంది. వచ్చే నెలలో భారత జట్టు కరీబియన్ పర్యటనకు వెళ్లనుంది. ఈ టూర్‌లో భాగంగా ఆతిథ్య వెస్టిండీస్‌తో టీమిండియా రెండు టెస్టులు, మూడు వన్డేలు, ఐదు టీ20లు ఆడనుంది.తొలుత టెస్టు సిరీస్ జరగనుంది. డొమెనికా వేదికగా జూలై 12 నుంచి ఈ టెస్టు సిరీస్ ప్రారంభం కానుంది. ఇక ఇప్పటికే టెస్టు, వన్డే సిరీస్‌లకు భారత జట్టును బీసీసీఐ ప్రకటించింది. టీ20 సిరీస్‌కు మాత్రం జూలై మొదటి వారంలో బీసీసీఐ ప్రకటించే అవకాశం ఉంది.ఇక టీ20 సిరీస్‌కు స్టార్ ఆటగాళ్లు కెప్టెన్ రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి, శుబ్‌మన్ గిల్‌కు విశ్రాంతి ఇవ్వాలని భారత సెలక్షన్ కమిటీ భావిస్తున్నట్లు సమాచారం. ఈ క్రమంలో యువ సంచలనం యశస్వీ జైశ్వాల్, ఐపీఎల్ హీరో రింకూ సింగ్‌కు టీ20 జట్టులో?అవకాశం ఇవ్వాలని సెలక్టర్లు యోచిస్తున్నట్లు టైమ్స్ ఇండియా తమ రిపోర్ట్‌లో పేర్కొంది.అదే విధంగా ఈ సిరీస్‌లో రోహిత్ స్థానంలో హార్దిక్ భారత జట్టుకు సారధ్యం వహించే ఛాన్స్ ఉంది. కాగా ఐపీఎల్-2023లో యశస్వీ జైశ్వాల్, రింకూ అద్భుతమైన ప్రదర్శన కనబరిచారు. ఈ ఏడాది సీజన్‌లో జైశ్వాల్ 625 పరుగులు చేయగా.. రింకూ 474 పరుగులు సాధించాడు. ఇక ఇప్పటికే విండీస్‌తో టెస్టు జట్టులో జైశ్వాల్ చోటు దక్కించుకున్న సంగతి తెలిసిందే.

# బరువు తగ్గాలనుకుంటున్నారా? వీటి గురించి ఎవరు చెప్పినా నమ్మొద్దు, అవన్నీ అపోహలే!



మంచి ఆరోగ్యకరమైన బరువు మెయింటైన్ చేయాలని చాలా మందికి ఉంటుంది. కానీ వ్యాయామం చేయకపోవడం వల్ల, సరైన ఆహారం తీసుకోకపోవడం వల్ల, జీవనశైలి అలవాట్ల వల్ల బరువు పెరిగి, పొట్ట ముందుకు తన్నుకువచ్చి చిన్నపాటి లాఫింగ్ బుద్ధలా కనిపిస్తారు చాలా మంది. కొందరు ఎట్టిపరిస్థితుల్లో బరువు తగ్గాలని ప్రయత్నిస్తుంటారు. జిమ్‌కు వెళ్లడం, డైట్ పాటించడం లాంటివి చేస్తుంటారు. ఇలాంటి వారికి బరువు ఎలా తగ్గాలో అని చిట్కాలు ఇచ్చే వారు చాలా మందే ఉంటారు. అది చేయాలి, ఇది చేయాలి అంటుంటారు. అందులో కొన్ని నిజాలు ఉంటాయి, అలాగే చాలా వరకు అపోహలు ఉంటాయి. మీరు బరువు తగ్గాలని అనుకుంటున్నా.. బరువు తగ్గడం కోసం ప్రయత్నిస్తున్నా.. ఎదుటివారు చెప్పే వాటిలో అపోహలు ఏంటో, వాస్తవాలు ఏంటో తెలుసుకోవడం మంచిది. మరి తెలుసుకుందామా.. టాయిలెట్‌లో 10 నిమిషాల కంటే ఎక్కువ సమయం గడుపుతున్నారా? జాగ్రత్త! మీరు ఒక భయంకరమైన వ్యాధి బారిన పడవచ్చు బరువు తగ్గడానికి ఆకలిని చంపుకోవాలి! ఆకలిని చంపుకోవడం ఎప్పటికీ సరైనది కాదు. ఒక పూట, రెండు పూటలు ఆహారం తీసుకోకుండా ఉండొచ్చు. కానీ ఆ తర్వాత ఎక్కువగా తినేసే అవకాశం ఉంటుంది. కాబట్టి ఫైబర్ ఉన్న ఆహారాలు తినడం వల్ల త్వరగా ఆకలి వేయకుండా ఉంటుంది. అలాగే ఒకేసారి ఎక్కువ మొత్తంలో తినకుండా చిన్న చిన్న భాగాలుగా తినడం అలవాటు చేసుకోవాలి. అలాగే తినేది ఏదైనా పోషకాహారమై ఉండేలా జాగ్రత్త పడాలి. వ్యాయామం చేస్తున్నా కాబట్టి ఎంతైనా తినొచ్చు! కేలరీలు తీసుకోవడాన్ని తగ్గించాలి, అలాగే ఒంట్లో పేరుకుపోయిన కొవ్వును కరిగించాలి అప్పుడే బరువు తగ్గుతారు. చెమటోడ్చి వ్యాయామం చేసి కొవ్వు కరిగించిన తర్వాత ఇష్టమొచ్చినట్లుగా తింటే మళ్లీ కేలరీలు శరీరానికి అందుతాయి. దీని వల్ల బరువు తగ్గడం జరగదు. క్రమం తప్పని వ్యాయామం, తక్కువ మొత్తంలో కేలరీలు తీసుకోవడం, పోషకాహారం తీసుకోవడం వల్ల బరువు తగ్గుతారు. పుష్కలంగా నీరు తాగితే బరువు తగ్గవచ్చు! నీరు తాగితే బరువు తగ్గలేరు. అయితే పుష్కలంగా నీరు తాగడం వల్ల బరువు తగ్గడాన్ని ప్రోత్సహిస్తుంది. పాలు, కూల్‌డ్రింక్స్, పండ్ల రసాలలో కేలరీలు ఉంటాయి. నీటిలో కేలరీలు ఉండవు. వాటికి బదులు నీటిని తాగడం మంచిదే. అలాగే భోజనానికి కొద్దిగా ముందు ఒకటీ రెండు గ్లాసుల నీరు తాగితే ఆహారం తక్కువ తీసుకునే అవకాశం ఉంటుంది. జననేంద్రియ చికాకు, దుర్వాసన? ఈ జననేంద్రియ సమస్యలను ఎప్పటికీ నిర్లక్ష్యం చేయకండి! ఆల్కహాల్ తీసుకోవడం వల్ల బరువు పెరుగుతారు! ఆల్కహాల్ లో కేలరీలు ఎక్కువగా ఉంటాయి. బీర్, వైన్, విస్కీ అన్నింటిలో కేలరీలు ఉంటాయి. ఎక్కువ మొత్తంలో ఆల్కహాల్ సేవించడం వల్ల శరీరంలో కేలరీలు పేరుకుపోతాయి. అందుకే బరువు తగ్గాలనుకుంటే ఆల్కహాల్ ను పూర్తిగా మానేయడం మంచిది. లేదంటే కనీసం నియంత్రణలో అయినా ఉంచుకోవాలి. బరువు తగ్గడానికి ఫైబర్ పుష్కలంగా తినాలి! బరువు తగ్గడంలో ఫైబర్ ది కీలక పాత్ర. పండ్లు, కూరగాయలు, చిక్కుళ్లు, తృణధాన్యాలు మొదలైన వాటిలో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. అలాగే వాటిలో కేలరీలు తక్కువగా ఉంటాయి. డైటరీ ఫైబర్ జీర్ణక్రియను నెమ్మదిస్తుంది. ఎక్కువ సేపు ఆకలి కాకుండా ఉంటుంది. అందుకే ఆహారం ఫైబర్ ఉండేలా చూసుకోవాలని వైద్యులు సూచిస్తుంటారు. అయితే అతి ఎక్కడా పనికి రాదు. ఎక్కువ మొత్తంలో ఫైబర్ తీసుకుంటే జీర్ణ సంబంధిత సమస్యలు వస్తాయి. అరగకపోవడం, మలబద్ధకం లాంటివి ఎదురవుతాయి. కాబట్టి పరిమితికి మించి ఏదీ తినకూడదు, తాగకూడదు. ఉపవాసం ఉంటే బరువు తగ్గవచ్చు! ఉపవాసం వల్ల శరీరానికి చాలా ప్రయోజనాలు ఉన్నాయి. ఇది శరీరాన్ని శుభ్రం చేసుకోవడానికి చాలా బాగా ఉపయోగపడుతుంది. అయితే సగం రోజు, పూర్తి రోజు ఉపవాసం వరకు ఎలాంటి సమస్యా లేదు. అంతకుమించితే మాత్రం ఆరోగ్య సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుంది. అలసట, మైకం, వికారం, రక్తపోటు తగ్గడం లాంటి సమస్యలు వస్తాయి. కాబట్టి ఉపవాసం వల్ల బరువు తగ్గుతారు అనేది వాస్తవం కాదు. గుండె జబ్బు మనకెందుకు వస్తుంది.. అనుకుంటున్నారేమో? అపోహలు వద్దు, నిజాలు తెలుసుకోండి ఇంటర్నెట్‌లో అందుబాటులో ఉన్న సమాచారం ఆధారంగా ఈ వ్యాసాన్ని రాయడం జరిగింది. కచ్చితత్వానికి, విశ్వసనీయతకు ఎలాంటి హామీ ఇవ్వడం లేదు. ఈ వ్యాసానికి సంబంధించిన ఏ విషయాన్నీ నిర్ధారించడంలేదు. ఈ వ్యాసం ఉద్దేశం సమాచారం అందించడం మాత్రమే. ఏదైనా పాటించే ముందు సంబంధిత నిపుణుల సలహా తీసుకోగలరు.

# గుండె జబ్బు మనకెందుకు వస్తుంది.. అనుకుంటున్నారేమో? అపోహలు వద్దు, నిజాలు తెలుసుకోండి



ఈ మధ్య గుండెపోటు వచ్చి పిల్లలు, యువకులు కూడా ప్రాణాలు కోల్పోతున్నారు. అప్పటి వరకు మన ముందే చలాకీగా ఉన్న వారు కూడా ఒక్కసారిగా కుప్పకూలి ప్రాణాలు వదిలేస్తున్నారు. ఎవరికి వస్తుంది, ఎప్పుడు వస్తుంది అని ఊహించలేకపోతున్నాం. ఒకప్పుడు లావుగా ఉన్నవారికి, ఊబకాయంతో బాధపడే వారికి, వయస్సు పెరిగిన వారికి గుండె పోటు, గుండె సంబంధిత వ్యాధులు ఎక్కువగా వచ్చేవి. కానీ ఈమధ్య యువకులు కూడా ప్రాణాలు కోల్పోతుండటం కలవరపెడుతోంది. నేను ఫిట్‌గా ఉన్నా, పొట్ట కూడా లేదు నాకు గుండెపోటు రాదు.. నాకేంటి నేనూ రోజూ జిమ్ చేస్తా గుండెపోటు వచ్చే సమస్యే లేదు.. పొట్ట లేదు, బరువు కూడా లేను నాకస్సలే రాదు.. అని చాలా మంది అనుకుంటారు. కానీ జిమ్ చేస్తూ గుండెపోటుతో ఈమధ్య కాలంలోనే చాలా మంది చనిపోయారు. కాబట్టి గుండె ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోవడం ముఖ్యమని వైద్యులు సూచిస్తున్నారు. అలాగే చాలా మందిలో గుండె జబ్బులు పట్ల ఉన్న అపోహలు ఏంటో, నిజాలేంటో తెలుసుకుంటే చాలా ఉపయోగకరంగా ఉంటుంది. యువతులకు గుండె జబ్బు వచ్చే ప్రమాదం లేదు వాస్తవం: అమెరికన్ హార్ట్ అసోసియేషన్ ప్రకారం గుండె జబ్బులు అన్ని వయస్సుల మహిళలను ప్రభావితం చేస్తాయి. ముఖ్యంగా గర్భనిరోధక మాత్రలు, పొగ త్రాగే యువతులకు గుండె జబ్బులు వచ్చే ప్రమాదం 20 శాతం ఎక్కువ. కదలకుండా ఉండే జీవనశైలిని అవలంబిస్తుంటే ఆ ప్రమాదం మరింత పెరుగుతుంది. అపోహ: గుండె జబ్బులు మహిళల్లో కంటే పురుషుల్లో అధికం వాస్తవం: అమెరికన్ హార్ట అసోసియేషన్ ప్రకారం, పురుషుల కంటే స్త్రీలకే ప్రమాదం ఎక్కువ. 65 ఏళ్ల కంటే ఎక్కువ వయసు ఉన్న మహిళల్లో గుండె జబ్బులే మరణానికి ప్రధాన కారణంగా ఉంది. 65 ఏళ్లు అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న వారు గుండెపోటు, స్ట్రోక్ లేదా గుండె జబ్బులు వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉందని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆన్ ఏజింగ్ తెలిపింది. అపోహ: డయాబెటిక్ మందులు తీసుకునేవారిలో గుండె జబ్బులు రావు వాస్తవం: మధుమేహానికి మందులు తీసుకోవడం వల్ల రక్తం చక్కెర స్థాయిలో నియంత్రణలో ఉంటాయి. కంటి చూపు కోల్పోవడం, నరాలు దెబ్బతినడం, మూత్రపిండ వ్యాధులు మొదలైన వాటిని నివారిస్తుంది. రక్తంలో చక్కెర స్థాయిలు తగ్గడం వల్ల రక్తనాళాలపై ప్రభావం పడుతుంది. అది గుండె జబ్బులను తెచ్చిపెట్టగలదు. టాయిలెట్‌లో 10 నిమిషాల కంటే ఎక్కువ సమయం గడుపుతున్నారా? జాగ్రత్త! మీరు ఒక భయంకరమైన వ్యాధి బారిన పడవచ్చు అపోహ: వారసత్వంగా గుండె జబ్బులు ఉంటే, మందులు తీసుకున్నా ప్రయోజనం ఉండదు వాస్తవం: కుటుంబ చరిత్రలో గుండె జబ్బులు ఉంటే ఇతరులకు కూడా వచ్చే అవకాశాలు ఎక్కువ. అయితే కొన్ని చర్యల వల్ల ఆ ప్రమాదాన్ని తగ్గించుకోవచ్చు. శారీరక శ్రమ, గుండెకు ఆరోగ్యాన్ని చేకూర్చే ఆహారం, కొలెస్ట్రాల్, రక్తపోటును నియంత్రణలో ఉంచుకోవడం, ధూమపానానికి దూరంగా ఉండటం, ఆరోగ్యకరమైన బరువును మెయింటైన్ చేయడం వల్ల గుండె జబ్బుల ప్రమాదం తగ్గుతుంది. అపోహ: ధూమపానం మానేస్తే గుండె జబ్బుల ప్రమాదం తగ్గదు వాస్తవం: ఇలా ధూమపానం మానేయగానే అలా రిజల్ట్స్ వచ్చేయదు. హార్వర్డ్ హెల్త్ ప్రకారం, స్మోకింగ్ మానేసిన సంవత్సరం తర్వాత గుండెపోటు వచ్చే ప్రమాదం 50 శాతం తగ్గుతుంది. అపోహ: రోజూ వ్యాయామం చేస్తే గుండె జబ్బులు రావు వాస్తవం: శారీరకంగా చురుకుగా ఉంచుకోవడం ఒక్కటే గుండె జబ్బులు ప్రమాదాన్ని తగ్గించదు. హార్ట్ ఫౌండేషన్ ప్రకారం క్రమం తప్పకుండా వ్యాయామం చేసే వారు అధిక కొలెస్ట్రాల్, రక్తపోటు, ధూమపానం, ఊబకాయం వంటి గుండె జబ్బులకు కారణమయ్యే ఇతర ప్రమాద కారకాలను కలిగి ఉండే అవకాశం ఉంది.

# టాయిలెట్‌లో 10 నిమిషాల కంటే ఎక్కువ సమయం గడుపుతున్నారా? జాగ్రత్త! మీరు ఒక భయంకరమైన వ్యాధి బారిన పడవచ్చు

తెల్లవారుజామున నిద్రలేచి టాయిలెట్‌కి వెళ్లాడు. గడియారం టిక్ చేస్తోంది. అరగంట, 45 నిమిషాలు గడిచాయి అయితే, మీరు బాత్‌రూమ్‌లో న్యూస్ పేపర్‌పై కళ్ళు పెట్టుకుని కూర్చోవడం లేదా మీ మొబైల్ ఫోన్‌ని ఉపయోగించడం లేదు. చాలా మందికి మొబైల్‌తో బాత్‌రూమ్‌కి వెళ్లే అలవాటు ఉంటుంది. గ్లోబల్ సర్వేలో, 73 శాతం మంది ప్రతివాదులు తమ ఫోన్‌ను టాయిలెట్‌లో ఉపయోగిస్తున్నట్లు అంగీకరించారు. 18 నుంచి 29 ఏళ్ల మధ్య వయసు వారిలో ఈ సంఖ్య చాలా ఎక్కువ. టాయిలెట్‌లో 10 నిమిషాల కంటే ఎక్కువ సమయం గడపడం వల్ల రకరకాల అనారోగ్య సమస్యలు తలెత్తుతాయని నిపుణులు చెబుతున్నారు. హేమోరాయిడ్స్ రావచ్చు - మలవిసర్జన చేయడానికి ఎక్కువసేపు టాయిలెట్‌లో కూర్చోవడం వల్ల మలద్వారంలోని సిరలపై ఒత్తిడి పడుతుంది. ఫలితంగా, అవి వాపు మరియు చికాకు మరియు నొప్పిని కలిగిస్తాయి. దీని నుండి ఇది హెమోరాయిడ్స్ అవుతుంది. దీనిని పైల్స్ లేదా పైల్స్ అని కూడా అంటారు. యూరినరీ ట్రాక్ట్ ఇన్ఫెక్షన్స్ రావచ్చు - టాయిలెట్ మీద ఎక్కువ సేపు కూర్చుంటే మూత్ర నాళంలో బ్యాక్టీరియా పేరుకుపోయి, అక్కడి నుంచి ఇన్ఫెక్షన్ రావచ్చు. కాబట్టి టాయిలెట్‌లో 10 నిమిషాల కంటే ఎక్కువసేపు కూర్చోవడం మానుకోండి. అలాగే, ఇన్ఫెక్షన్ రాకుండా ఎల్లప్పుడూ మిమ్మల్ని మీరు శుభ్రంగా ఉంచుకోండి. నిపుణుల అభిప్రాయం ప్రకారం, మూత్రం నిలుపుకోవడం మరియు తగినంత నీరు త్రాగకపోవడం ఈ సమస్య అభివృద్ధి చెందే ప్రమాదాన్ని పెంచుతుంది. కాబట్టి రోజంతా పుష్కలంగా నీరు త్రాగాలి మరియు మూత్రాన్ని పట్టుకోకండి. తగినంత నీరు తాగడం వల్ల శరీరం నుండి బ్యాక్టీరియాను బయటకు పంపుతుంది. నీటి వృధా మరియు దినచర్యకు అంతరాయం - టాయిలెట్‌లో ఎక్కువ సమయం గడపడం వల్ల అవసరమైన దానికంటే ఎక్కువ నీరు వినియోగిస్తుంది మరియు రోజువారీ దినచర్యకు అంతరాయం కలిగిస్తుంది. చాలా మంది ఉదయం నిద్రలేచి టాయిలెట్ చేయడానికి చాలా సమయం తీసుకుంటారు, వారు పనికి ఆలస్యం అవుతారు. ఇది ఆఫీసుకు వెళ్లడం, పాఠశాలకు వెళ్లడం వంటి రోజువారీ పనులకు ఆటంకం కలిగిస్తుంది.



# చుండ్రుతో హెయిర్ ఫాల్, డ్యామేజ్ అయిన జుట్టును రక్షించడానికి ఇవి ప్రయత్నించండి...



మీరు అందంగా కనిపించడంలో మరియు మంచి అనుభూతి చెందడంలో మీ జుట్టు ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. అందువల్ల, మీ జుట్టును జాగ్రత్తగా చూసుకోవడం చాలా ముఖ్యం. కనీసం వారానికి ఒకసారైనా నూనె, షాంపూ, కండిషనింగ్ వంటివి చేయాలి. జుట్టు పొడిబారడం, జుట్టు రాలడం, నెరిసిన జుట్టు, బలహీనమైన జుట్టు వంటి సాధారణ జుట్టు సమస్యలు ఉన్నవారు తగిన కండీషనర్‌ని ఉపయోగించాలి. కండిషనింగ్ అనేది మీ జుట్టును మృదువుగా, మెరుస్తూ మరియు హైడ్రేటెడ్‌గా ఉంచడంలో సహాయపడే ఒక పద్ధతి. మీకు తక్షణ ఫలితాలను అందించగల రసాయనాలతో కూడిన కండీషనర్లు మార్కెట్లో పుష్కలంగా అందుబాటులో ఉన్నాయి. ఇవి మీ జుట్టుకు మంచివి కావు. డ్యామేజ్ అయిన జుట్టును రక్షించడానికి మరియు నిర్వహించడానికి నేచురల్ కండీషనర్ గ్రేట్ గా సహాయపడుతుంది. మీకు సులభంగా లభించే సహజసిద్ధమైన పదార్థాలను సేకరించడం ద్వారా మీరు ఇంట్లోనే రసాయన రహిత కండిషనర్‌లను తయారు చేసుకోవచ్చు. మెరిసే మరియు ఆరోగ్యకరమైన జుట్టును పొందడానికి ఈ కథనంలో ఇవ్వబడిన సహజ కండిషనర్లను ప్రయత్నించండి. అరటి జుట్టు కండీషనర్ కావలసినవి: తురిమిన అరటిపండు ఒకటి, తేనె 3 టేబుల్ స్పూన్లు, పాలు 3 టేబుల్ స్పూన్లు, ఆలివ్ ఆయిల్ మరియు గుడ్డు పచ్చసొన మూడు టేబుల్ స్పూన్లు తీసుకోండి. విధానం: అన్ని పదార్థాలను కలిపి మెత్తగా పేస్ట్ చేయాలి. దీన్ని జుట్టుకు పట్టించి 20-30 నిమిషాల పాటు అలాగే ఉంచాలి. చల్లని నీరు మరియు షాంపూతో మీ జుట్టును బాగా కడగాలి. కోటీశ్వరుడు అయ్యే అదృష్టం మరియు ప్రతిభ ఈ 5 రాశులకే ఉంది..ఇందులో మీ రాశి? వెనిగర్ మరియు గుడ్డు కండీషనర్ కావలసినవి: 2-3 గుడ్లు, ఒక టేబుల్ స్పూన్ వెనిగర్, రెండు టేబుల్ స్పూన్ల నిమ్మరసం, ఒక టేబుల్ స్పూన్ ఆలివ్ ఆయిల్ మరియు ఒక టేబుల్ స్పూన్ తేనె. విధానం: మందపాటి పేస్ట్‌గా ఉండేలా బ్లెండర్‌లో పదార్థాలను కలపండి. దీన్ని జుట్టు చివర్లకు అప్లై చేసి 15-20 నిమిషాల పాటు అలాగే ఉంచాలి. తరువాత, మీ జుట్టును గోరువెచ్చని లేదా చల్లటి నీటితో బాగా కడగాలి. ఈ రాశుల వారి ప్రేమ నిజమైనది కాదు... తమ ప్రేమను ఎవరూ చెడగొట్టకపోయినా, వారే పాడు చేసుకుంటారు. కొబ్బరి నూనె, పెరుగు మరియు తేనె కండీషనర్ కావలసినవి: ఒక టేబుల్ స్పూన్ కొబ్బరి నూనె, ఒక టేబుల్ స్పూన్ తేనె, ఒక టేబుల్ స్పూన్ నిమ్మరసం, రెండు టేబుల్ స్పూన్ల పెరుగు మరియు ఒక టేబుల్ స్పూన్ రోజ్ వాటర్. విధానం: అన్నింటినీ బాగా మిక్స్ చేసి, ఆ పేస్ట్‌ని జుట్టుకు పట్టించాలి. 15-20 నిమిషాలు తలపై ఉంచండి. తరువాత, చల్లని నీటితో జుట్టును బాగా కడగాలి. పెరుగు జుట్టు కండీషనర్ కావలసినవి: ఆరు టేబుల్ స్పూన్ల పెరుగు మరియు ఒక గుడ్డు. విధానం: పెరుగు వేసి గుడ్లు బాగా కొట్టండి. ఈ మిశ్రమాన్ని మీ జుట్టుకు పట్టించి బాగా మసాజ్ చేయండి. మీ జుట్టును మృదువైన టవల్ లేదా గుడ్డతో కప్పండి. కనీసం 30 నిమిషాలు అలాగే ఉంచండి మరియు మీ జుట్టును చల్లటి నీటితో శుభ్రం చేసుకోండి. ఆపిల్ సైడర్ వెనిగర్ కండీషనర్ కావలసినవి: రెండు టేబుల్ స్పూన్ల ఆపిల్ సైడర్ వెనిగర్, ఒక టేబుల్ స్పూన్ తేనె మరియు రెండు కప్పుల నీరు. విధానం: అన్ని పదార్థాలను బాగా మిక్స్ చేసి మెత్తగా పేస్ట్ చేయాలి. దీన్ని మీ జుట్టుకు అప్లై చేయండి. తరువాత, 15-30 నిమిషాల తర్వాత చల్లని నీటితో జుట్టును కడగాలి. అలోవెరా హెయిర్ కండీషనర్ కావలసినవి: నాలుగు టేబుల్ స్పూన్ల అలోవెరా జెల్, ఒక టేబుల్ స్పూన్ నిమ్మరసం విధానం: పదార్థాలను బాగా మిక్స్ చేసి మెత్తగా పేస్ట్ చేయాలి. ఈ పేస్ట్‌ను మీ జుట్టుకు అప్లై చేసి కొంత సమయం తర్వాత గోరువెచ్చని నీటితో శుభ్రం చేసుకోవాలి. చివరి గమనిక పైన పేర్కొన్న ఉత్పత్తులను మీ జుట్టు పొడవును బట్టి తీసుకోవచ్చు లేదా మార్చవచ్చు. ఉత్తమ ఫలితాల కోసం ఈ సహజ హెయిర్ కండీషనర్‌ని క్రమం తప్పకుండా ఉపయోగించండి.

# వర్షాకాలంలో ఆరోగ్యంగా ఉండాలంటే తప్పక తినాల్సిన ఆహారాలు!

వర్షాకాలం మొదలైంది. రుతుపవనాల వర్షం ప్రారంభమైంది మరియు ఉష్ణోగ్రత నుండి ఉపశమనం పొందింది. అయితే వర్షాకాలంలో కొన్ని ఆరోగ్య సమస్యలు సర్వసాధారణం. వర్షాకాలంలో అంటువ్యాధులు, జీర్ణ సమస్యలు మరియు అలెర్జీలు సర్వసాధారణం. కానీ కొన్ని జాగ్రత్తలు మరియు ఆరోగ్యకరమైన ఆహారాన్ని అనుసరించడం ద్వారా ఈ సీజన్‌ను చాలా వరకు ఆస్వాదించవచ్చు. కాబట్టి వర్షాకాలంలో మనం ఏ ఆహారం ద్వారా మన ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చో చూద్దాం. మీరు వర్షాలు ఆరోగ్యంగా మరియు ఆరోగ్యంగా ఉండాలంటే, మీ ఆహారంలో ఈ ఆహారాలను చేర్చుకోండి: సూప్ అనారోగ్యకరమైన రోడ్‌సైడ్ చాట్‌లను తినడానికి బదులుగా, మీకు ఆకలిగా ఉంటే పైపింగ్ హాట్ సూప్‌ని ప్రయత్నించండి. పోషకాలతో కూడిన సూప్‌లు సులభంగా జీర్ణమవుతాయి మరియు మీ కడుపుని సంతోషంగా ఉంచుతాయి. నల్ల మిరియాలు, వెల్లుల్లి మరియు అల్లంతో చేసిన చికెన్ సూప్ లేదా వెజిటబుల్ కార్న్ సూప్ యొక్క గిన్నె మిమ్మల్ని రోజంతా హైడ్రేట్‌గా ఉంచుతుంది. 2. జామున్, ప్లం - జామున్ మరియు ప్లం వంటి పండ్లు వర్షాకాలంలో మీ రోజువారీ ఆహారంలో భాగం కావాలి. జామూన్ తీపి కానీ కొద్దిగా ఆమ్ల రుచిని కలిగి ఉంటుంది. జామూన్ నుండి తయారైన రసంలో బయోయాక్టివ్ ఫైటోకెమికల్స్ కూడా ఉంటాయి. ఇది కాలేయ వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. ఇవి విటమిన్లు మరియు ఖనిజాలతో నిండి ఉన్నాయి. 3. మొలకలు - మొలకలు అన్ని సీజన్లలో ముఖ్యంగా వర్షాకాలంలో మీ ఆరోగ్యానికి మంచివి. ప్రొటీన్లు అధికంగా ఉండే మొలకలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. అవి మీ రోగనిరోధక శక్తిని పెంచుతాయి. తద్వారా మీ శరీరం సూక్ష్మక్రిములతో పోరాడటానికి సహాయపడుతుంది. టాయిలెట్‌లో 10 నిమిషాల కంటే ఎక్కువ సమయం గడుపుతున్నారా? జాగ్రత్త! మీరు ఒక భయంకరమైన వ్యాధి బారిన పడవచ్చు 4. తేనెతో కూడిన హెర్బల్ టీ - తులసి టీ మరియు అల్లం టీ వంటి హెర్బల్ టీలు వర్షాకాలంలో మీకు మంచి స్నేహితులు. హెర్బల్ టీ తాగడం వల్ల జలుబు మరియు ఫ్లూ నుండి మిమ్మల్ని సురక్షితంగా ఉంచుతుంది మరియు మీ రోగనిరోధక శక్తిని పెంచుతుంది. ఇందులో కొన్ని చుక్కల తేనె కలిపి తాగడం మరింత మంచిది. ఇవి యాంటీ బాక్టీరియల్ లక్షణాలకు ప్రసిద్ధి చెందాయి. చక్కెరకు బదులుగా తేనెను ఉపయోగించవచ్చు. 5. పసుపు పాలు - ఒక సాధారణ వంట పదార్థం పసుపు. ఇది ఒక అద్భుత మూలిక, ఇది ప్రతి సీజన్‌లో ఏ రూపంలో తీసుకుంటే అనేక ప్రయోజనాలను కలిగి ఉంటుంది. యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు పుష్కలంగా ఉన్న పసుపు మీ రోగనిరోధక వ్యవస్థను మెరుగుపరుస్తుంది మరియు ఇన్ఫెక్షన్ల వ్యాప్తిని నివారిస్తుంది. వర్షాకాలంలో ఫిట్‌గా ఉండాలంటే రాత్రిపూట గోరువెచ్చని పసుపు పాలు తాగడం మంచిది. జననేంద్రియ చికాకు, దుర్వాసన? ఈ జననేంద్రియ సమస్యలను ఎప్పటికీ నిర్లక్ష్యం చేయకండి! 6. ప్రోబయోటిక్స్ ప్రోబయోటిక్స్ ప్రేగులలో నివసిస్తాయి. అవి వ్యాధిని కలిగించే సూక్ష్మజీవులతో పోరాడటానికి మరియు మన శరీరంలో చెడు బ్యాక్టీరియా వృద్ధి చెందకుండా నిరోధించడంలో సహాయపడతాయి. పెరుగు, మజ్జిగ, పచ్చళ్లు, కూరగాయలు తీసుకుంటే మనకు లభిస్తుంది. 7. నిమ్మకాయ నిమ్మకాయ విటమిన్ సికి మంచి మూలం. ఇది మన రోగనిరోధక శక్తిని బలపరుస్తుంది. వర్షాకాలం అంటే మనం రోగాల బారిన పడే సమయం. విటమిన్ సి ఇన్ఫెక్షన్లతో పోరాడుతుంది, జీర్ణక్రియను సులభతరం చేస్తుంది మరియు ఎముకల ఆరోగ్యాన్ని కాపాడుతుంది. బయోయాక్టివ్ సమ్మేళనాలు మరియు ఫ్లేవనాయిడ్లతో నిండిన నిమ్మకాయ ఆరోగ్యాన్ని కాపాడుతుంది.




# సూపర్ స్టార్ ఫ్యామిలీ రేర్ క్లిక్




తమిళ సూపర్ స్టార్ అజిత్ కుమార్ భార్య షాలిని మరియు అతని పిల్లలు అనౌష్క ఇంకా ఆద్విక్ లు చాలా అరుదుగా మాత్రమే మీడియాలో కనిపిస్తూ ఉంటారు. పబ్లిసిటీకి.. మీడియాకు దూరంగా ఉండే అజిత్ కుమార్ పిల్లలు ఇద్దరు తాజాగా ఒక కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా తీసుకున్న ఫోటో వైరల్ అవుతోంది.అజిత్ కుమార్ భార్య షాలిని సోదరి అయిన షామ్లి 'షీ' అనే పేరుతో ఆర్ట్ గ్యాలరీ ఏర్పాటు చేయడం జరిగింది. ఆ ఆర్ట్ గ్యాలరీ కి షాలిని తన పిల్లలతో కలిసి హాజరు అయ్యింది. ఆ సందర్భంగా తీసుకున్న ఈ ఫోటో అందరి దృష్టిని ఆకర్షిస్తోంది.షామ్లి చిన్నతనంలో ఎన్నో సినిమాల్లో బాల నటిగా నటించింది. ఓయ్ సినిమా తో హీరోయిన్ గా ఎంట్రీ ఇచ్చిన విషయం తెల్సిందే. హీరోయిన్ గా ఆశించిన స్థాయి లో సక్సెస్ మరియు గుర్తింపు రాలేదు. దాంతో చేసేది లేక ఇండస్ట్రీకి షామ్లి దూరంగా ఉంటున్న విషయం తెల్సిందే.ఇదే సమయంలో ఆమె తనకు ఉన్న ఆర్ట్ ఇంట్రెస్ట్ తో చెన్నై లో ఒక భారీ ఆర్ట్ ఎగ్జిబీషన్ ను ఏర్పాటు చేయడం జరిగింది. ఆ ఎగ్జిబిషన్ ప్రారంభోత్సవానికి అజిత్ కుమార్ షాలిని దంపతులు పిల్లలతో హాజరు అవ్వాల్సి ఉన్నా కూడా... అజిత్ ఇతర పనులతో బిజీగా ఉండటం వల్ల షాలిని మరియు పిల్లలు మాత్రమే హాజరు అయ్యారు.అజిత్ కుమార్ ఈ ఫ్రేమ్ లో మిస్ అయినా కూడా షాలిని ఇద్దరు పిల్లలు మరియు షామ్లి లు ఉన్న ఈ క్లిక్ కచ్చితంగా ఎప్పటికి అజిత్ అభిమానులకు గుర్తుండి పోతుంది అంటూ అభిమానులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. సోషల్ మీడియా లో ఈ ఫోటో వైరల్ అవుతోంది.

# అకీరా గురించి ఇంట్రెస్టింగ్ విషయం చెప్పిన రేణు దేశాయ్



పవన్ కళ్యాణ్ తనయుడు అకీరా హీరోగా ఎప్పుడెప్పుడు ఇండస్ట్రీలో అడుగు పెడతాడా అంటూ ఫ్యాన్స్ తో పాటు అంతా కూడా ఆసక్తిగా ఎదురు చూస్తున్న విషయం తెల్సిందే. ఈ సమయంలోనే అకీరా యొక్క ఫోటోలు.. వీడియోలు సోషల్ మీడియాలో ప్రత్యక్షం అయిన ప్రతిసారి కూడా వైరల్ అవుతూనే ఉన్నాయి. తాజాగా అకీరా వీడియో ఒకటి వైరల్ అవుతోంది.రేణు దేశాయ్ మరోసారి తన కొడుకు వీడియోను సోషల్ మీడియా లో షేర్ చేసింది. ఈసారి అకీరా జిమ్ చేస్తున్న వీడియోను షేర్ చేసింది. ఫేస్ చూపించకుండా అకీరా ని వెనుక వైపు నుండి చూపిస్తూ అందరిని సర్ ప్రైజ్ చేసింది.అకీరా జిమ్ చేస్తున్న సమయంలో పిచ్చి ఇంగ్లీష్ పాటలు.. మ్యూజిక్ వినకుండా తెలుగు లేదా హిందీ పాటలు వినడం తనకు సంతోషాన్ని కలిగిస్తుందని రేణు దేశాయ్ సోషల్ మీడియా ద్వారా పేర్కొంది.అకీరా జిమ్ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. జిమ్ లో సాధారణంగా సెలబ్రెటీలు వర్కౌట్ లు చేసే సమయంలో ఇంగ్లీష్ పాటలు వింటారు కానీ అకీరా తెలుగు లేదా హిందీ పాటలు వింటున్నాడు అంటే కచ్చింగా ఇండస్ట్రీ పై మరియు తెలుగు వారిపై ఆసక్తి ఉన్నట్లే అంటూ కొందరు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.ఇన్నాళ్లు సంగీతం.. డాన్స్ నేర్చుకుంటూ అకీరా సోషల్ మీడియా లో సందడి చేశాడు. మొదటి సారి జిమ్ లో వర్కౌట్ లు చేస్తూ కనిపించడం తో అంతా కూడా ఇక అకీరా సినిమా ఇండస్ట్రీ లో అడుగు పెట్టడమే తరువాయి అన్నట్లుగా మాట్లాడుకుంటున్నారు.అకీరా కు ఇష్టం అయితే.. సినిమా ఇండస్ట్రీలో అతడు నటించాలి అనుకుంటే తనకు ఎలాంటి ఇబ్బంది లేదు అన్నట్లుగా రేణు దేశాయ్ పలు సందర్భాల్లో పేర్కొన్నారు. కనుక అకీరా ఇండస్ట్రీలో అడుగు పెట్టడం ఖాయం అని చాలా మంది అభిమానులు నమ్మకంతో ఉన్నారు.




# తేజ్ అచ్చం మేనమామే..!



మెగాస్టార్ చిరంజీవి మేనల్లుడిగా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన సాయి ధరమ్ తేజ్ పిల్లా నువ్వు లేని జీవితం సినిమాతో తన కెరీర్ ని మొదలుపెట్టాడు. అప్పటి నుంచి వరస హిట్లతో ముందుకు దూసుకుపోయాడు. మధ్యలో కాస్త తడపడినా మళ్లీ లైన్ లోకి వచ్చేశాడు.ఇటీవల విరూపాక్ష సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన తేజ్ బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్నాడు. అతని కెరీర్ లోనే ఎక్కువ కలెకషన్లు రాబట్టిన చిత్రంగా నిలిచింది. రూ.100 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టింది. చాలా కాలం తర్వాత ఆయన దొరికిన హిట్ ఇది. ఈ సినిమాకి ముందు ఆయన చాలా పెద్ద రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. దాని నుంచి కోలుకున్న తర్వాత ఈ సినిమా చేసి హిట్ కొట్టాడు.ఈ మూవీ హిట్ తో తేజ్ మంచి జోరు మీద ఉన్నాడు. తర్వాత సినిమాల విషయంలో ఆచితూచి అడుగులు వేస్తూ మంచి కథలను ఎంచుకుంటున్నాడు. కాగా సాయి ధరమ్ తేజ్ సోషల్ మీడియాలో సైతం చాలా చురుకుగా ఉంటారు.అప్పుడప్పుడు తన ఫోటోలను తన అభిప్రాయాలను షేర్ చేసుకుంటూ ఉంటారు. కాగా తన సోషల్ మీడియాలో తన పేరును మార్చేశాడు. తేజ్ కి బదులు జెట్ పంజా అని పెట్టుకోవడం విశేషం.ఇదిలా ఉండగా తాజాగా ఆయన స్టైలిష్ లుక్ లుక్ మెరిసిపోయాడు. బ్లాక్ కలర్ టీ షర్ట్ ధరించి కళ్లకు నల్ల కళ్లద్దాలు పెట్టుకొని కనిపించారు. అయితే ఈ ఫోటోలో ఆయనను చూస్తుంటే తేజ్ కన్నా ముందు చిరంజీవే గుర్తుకు వచ్చారని ఫ్యాన్స్ రియాక్ట్ అవుతున్నారు. వింటేజ్ చిరంజీవిలా ఉన్నారని అందరూ భావిస్తున్నారు. కొందరు మాత్రం చిరు కాదు పవన్ లా ఉన్నాడని కామెంట్స్ చేస్తుండటం విశేషం.మరోవైపు ఈ ఫోటోలు వద్దు మాకు బ్రో టీజర్ కావాలి అని కామెంట్స్ చేస్తున్నారు. ఇదిలా ఉండగా ప్రస్తుతం సాయిధరమ్ తేజ్ తన చిన్న మేనమామ పవన్ కళ్యాణ్ తో కలిసి బ్రో సినిమా చేస్తున్నారు. ఈ సినిమాలో పవన్ దేవుడుగా సాయి ధరమ్ తేజ్ భక్తుడిగా కనపించనున్నాడు. వినోదయ సీతం సినిమాకి రీమేక్ గా ఈ సినిమా తెరకెక్కుతోంది. త్వరలోనే ప్రేక్షకుల ముందుకు ఈ సినిమా రానుంది.

# ఆమె లైఫ్ఫే పెద్ద లస్ట్ అంట.. ఒక్కమాటతో వార్తల్లోకి వచ్చేసింది



సెక్స్ అన్న మాటను ఎంత బూతుగా చూస్తారో.. లస్ట్ అనే మాటను అంతేలా తప్పుగా చూస్తుంటారు. అలాంటి మాటతో వెబ్ సిరీస్ చేస్తే.. హాట్ టాపిక్ గా మారకుండా ఎందుకు ఉంటుంది. లస్ట్ స్టోరీస్ 2 పేరుతో త్వరలో ఓటీటీలో విడుదల కానున్న ఈ వెబ్ సిరీస్ వివాదాలకు కేరాఫ్ అడ్రస్ గా మారుతోంది. లస్ట్ అనే పదంపై పలువురు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు.నాలుగు ఎపిసోడ్ లతో రూపొందిస్తున్న ఈ సిరీస్ కు దర్శకులుగా వ్యవహరిస్తున్న వారు సాదాసీదా వాళ్లు కాదు. నటీనటులు కూడా పేరున్న వారే కావటం దీనిపై మరింత ఆసక్తి పెంచేలా చేస్తోంది.అమిత్ ఆర్ శర్మ.. ఆర్ బాల్కీ.. సుజోయ్ ఘోష్.. కొంకణాసేన్ శర్మ లాంటి వారు దర్శకత్వం వహించిన ఈ నాలుగు ఎపిసోడ్ లలో నటించిన తారాగణం విషయానికి వస్తే.. కాజోల్.. తమన్నా.. మ్రణాల్ ఠాకూర్.. విజయ్ వర్మ.. కుముద్ మిశ్రా లాంటి అగ్రనటీనటులు నటించటంతో దీనిపై మరింత ఆసక్తి ఎక్కువ అవుతోంది.దీనికి మరింత ప్రచారం కల్పించే దిశగా దర్శకనిర్మాతల తీరుతో.. ఇదో హాట్ టాపిక్ గా మారింది. లస్ట్ అనే పదం మీద అభ్యంతరాలు వ్యక్తమవుతున్న వేళ.. సీనియర్ నటి కాజోల్ రియాక్టు అయ్యారు.లస్ట్ అంటే ఎవరికి నచ్చినట్లుగా వారు అర్థం చెప్పుకుంటున్నారంటూ.. "లస్ట్ అనే పదానికి కామం.. మోహం.. విపరీతమైన కాంక్ష.. గాఢమైన కోరిక లాంటి అర్థాలు ఉన్నాయి నా ఉద్దేశంలో లస్ట్ అంటే గాఢమైన కోరిక. అది ఏ విషయంలో అయినా కావొచ్చు. నావరకు నాకు నా జీవితమే అతి పెద్ద లస్ట్' అంటూ వ్యాఖ్యానించారు.కాజోల్ మాటలపై ఇప్పుడు అందరి చూపు పడింది. జీవితంలోని తన లస్ట్ గురించి చెబుతూ.. ఇష్టమైన ఫుడ్ తినటం.. డ్యాన్స్ చేయటం.. సంగీతం వినటం.. కుట్లు అల్లికలు.. ఇవన్నీ లస్ట్ లే అంటూ కొత్త అర్థాన్ని చెప్పే ప్రయత్నం చేస్తున్నారు. లస్ట్ మాటను అందరూ ఆమోదించే పదంలా మార్చేలా ఉన్న కాజోల్ వ్యాఖ్యలు మరింత చర్చకు తెర తీశాయని చెప్పక తప్పదు.

# శ్రియాని ఉర్ఫీ జావెద్ తో పోలుస్తున్నారుగా?

టాలీవుడ్ లో స్టార్ హీరోయిన్ గా సుదీర్ఘకాలం కొనసాగిన అందాల భామ శ్రియా శరన్. తెలుగులో యంగ్ హీరోల నుంచి స్టార్స్ వరకు అందరితో కూడా ఈ అమ్మడు ఆడిపాడింది. కెరియర్ ఆరంభంలోనే మెగాస్టార్ చిరంజీవి నాగార్జున వెంకటేష్ లాంటి స్టార్స్ తో నటించింది. దశాబ్దానికి పైగా ఆమె టాప్ చైర్ లో కొనసాగింది. అలాగే అత్యధిక రెమ్యునరేషన్ తీసుకున్న హీరోయిన్ గా నిలిచింది.అయితే ఇప్పుడు రష్యాకి చెందిన బ్యాడ్మింటన్ క్రీడాకారుడుని పెళ్లి చేసుకొని శ్రియా శరన్ ఆ దేశంలోనే సెటిల్ అయ్యింది. సినిమా షూటింగ్ ల కోసం మాత్రమే వస్తూ ఉంటుంది. ఇప్పుడు ఇప్పుడు సీనియర్ హీరోయిన్ కేటగిరీలో చేరిపోయిన ఈ బ్యూటీ గత ఏడాది హిందీలో దృశ్యం 2తో ప్రేక్షకుల ముందుకి వచ్చింది. అలాగే తెలుగులో కూడా ఓ సినిమాలో కనిపించింది.అయితే సినిమాల ద్వారా కంటే ఇన్ స్టాగ్రామ్ తో ఈ అమ్మడు నిత్యం ట్రెండింగ్ లో ఉంటుంది. కూతురు ప్రస్తుతం స్కూలింగ్ ఏజ్ లో ఉంది.ఇక టైమ్ దొరకడంతో ఈ అమ్మడు మరల సినిమాలు చేయడానికి రెడీ అవుతోంది. మూవీస్ లేదంటే వెబ్ సిరీస్ లలో అవకాశాల కోసం ప్రయత్నం చేస్తోంది. అందులో భాగంగా నిత్యం హాట్ హాట్ ఫోటోషూట్ లతో అలరిస్తూ ఉంది.అయితే ఈ మధ్య శ్రియా శరన్ కాస్ట్యూమ్స్ విషయం మరింతగా హద్దులు దాటిపోతోంది. ఈ నేపథ్యంలో సోషల్ మీడియాలో ట్రోలింగ్ కి గురవుతోంది.తాజాగా ఈ అమ్మడు నడుము అందాలు చూపిస్తూ బ్లా కలర్ లాంగ్ ఫ్రాక్ లో హాట్ ఫోటోలని ఇన్ స్టాగ్రామ్ లో పంచుకుంది. ఈ ఫోటోలని చూస్తున్న నెటిజన్లు బాలీవుడ్ ట్రెండీ బ్యూటీ ఉర్ఫీ జావెద్ తో పోల్చడం విశేషం.కాస్ట్యూమ్స్ విషయంలో ఇలా రోజు రోజుకి తగ్గించేస్తూ శృతి మించిన అందాల ప్రదర్శనతో ఉర్ఫీ జావెద్ ని శ్రియా శరన్ తలపిస్తుంది అంటూ కామెంట్స్ చేస్తున్నారు. బాలీవుడ్ లో విచిత్రమైన కాస్ట్యూమ్స్ తో ఉర్ఫీ జావెద్ సోషల్ మీడియాలో విపరీతమైన పాపులారిటీ తెచ్చుకుంది. ఆమెకి సినిమాల ద్వారా కంటే సోషల్ మీడియా ద్వారానే పాపులర్ అయ్యింది. ఇప్పుడు శ్రియా కాస్ట్యూమ్స్ ని కూడా ఉర్ఫీతో పోల్చడం గమనార్హం.



# ప్రభాస్ చరణ్.. లోకేష్ కనగరాజ్ కుండబద్దలు..



తమిళ ఇండస్ట్రీలోనే కాకుండా ఇప్పుడు సౌత్ ఇండస్ట్రీ మొత్తంలో కూడా లోకేష్ కనగరాజ్ పేరు బాగా వైరల్ అవుతోంది. అతను ఎలాంటి సినిమా చేసిన కూడా నేటి జనరేషన్ ను ఎంతగానో ఎట్రాక్ట్ చేసే ప్రయత్నం అయితే చేస్తున్నాడు. ముఖ్యంగా ప్రతి సినిమా కథను మరో సినిమా కథకు లింకు చేస్తూ ఒక యూనివర్స్ క్రియేట్ చేసుకుంటున్నాడు.మరో 10 ఏళ్లకాలం పాటు ఈ తరహా లోనే సినిమాలు చేసి రిటైర్మెంట్ అవుతాను అని కూడా అతను వివరణ ఇచ్చాడు. దీంతో తదుపరి సినిమాలపై అంచనాలు గట్టిగానే పెరుగుతున్నాయి. తప్పకుండా అతను మరి కొంతమంది హీరోలను కూడా తన ప్రపంచంలోకి తీసుకువస్తాడు అనే చెప్పకనే చెప్పేసాడు. అయితే ఆ లిస్టులో టాలీవుడ్ అగ్ర హీరోలు ప్రభాస్ తో పాటు రామ్ చరణ్ కూడా ఉంటారు అని చాలా రోజులుగా కథనాలు అయితే వెలువడుతున్నాయి.ముఖ్యంగా రెండు మూడు రోజుల క్రితం నుంచి సోషల్ మీడియాలో ప్రభాస్ లోకేష్ కనగరాజు తో సినిమా చేయబోతున్నట్లు అధికారికంగా క్లారిటీ ఇచ్చారు అని కూడా వార్తలు వచ్చాయి.అయితే ఈ విషయంలో దర్శకుడు లోకేష్ కనగరాజు క్లారిటీ ఇచ్చే ప్రయత్నం చేశాడు. ప్రస్తుతం విజయ్ తో సినిమా చేస్తున్న లోకేష్ భవిష్యత్తులో ఎవరితో చేస్తారనే విషయంలో మాత్రం క్లారిటీ ఇవ్వలేదు.ముఖ్యంగా రామ్ చరణ్ ప్రభాస్ తనకు మంచి మిత్రులు అని అయితే వారితో సినిమాలు అయితే ఫిక్స్ కాలేదు అని చెప్పేసాడు. ప్రస్తుతం తన ఫోకస్ మొత్తం కూడా లియో సినిమా పైనే ఉంది అని భవిష్యత్తులో అవకాశం ఉంటే అలాంటి అగ్ర హీరోలతో వర్క్ చేయడానికి తనకు ఎలాంటి అభ్యంతరం లేదు అని అతను వివరణ ఇచ్చాడు.ఏదేమైనప్పటికీ కూడా ప్రభాస్ లోకేష్ కాంబినేషన్ సెట్ అయితే చూడాలి అని ఫాన్స్ అయితే ఎంతో కోరుకున్నారు.ఒక చిన్న గాసిప్ తోనే ఈ కాంబినేషన్ పై చాలా రకాల కథనాలు వెలుపడ్డాయి. కానీ లోకేష్ మాత్రం ప్రభాస్ తో చేయడానికి ఎలాంటి కథ సిద్ధం చేయలేదు అని కుండబద్దలు కొట్టేసాడు. దీంతో ఫాన్స్ అయితే ఈ విషయంలో కొంత అప్సెట్ అవుతున్నప్పటికీ కూడా లోకేష్ కనగరాజ్ తలుచుకుంటే తన యూనివర్స్ లో ప్రభాస్ ను ఈజీగా తీసుకురావచ్చు అని చెబుతున్నారు. మరి ఆ కోణంలో ఈ దర్శకుడు ఆలోచిస్తాడో లేదో చూడాలి.

# శ్రీవిష్ణు.. రిస్క్ తీసుకోక తప్పట్లే

సరికొత్త కథలు విభిన్న స్టోరీలతో సినిమాలు చేయడంలో యంగ్ హీరో శ్రీ విష్ణు ముందుంటాడు. తాజాగా ఆయన హీరోగా నటిస్తున్న చిత్రం సామజవరగమన. రామ్ అబ్బరాజు ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. బిగిల్ ఫేం తమిళ నటి రెబా జాన్ ఈ చిత్రంలో శ్రీవిష్ణుకు జోడీగా నటిస్తోంది. ఈ సినిమాను హాస్య మూవీస్ బ్యానర్ పై రాజేష్ దండ నిర్మిస్తున్నారు.ఇప్పటికే ఈ సినిమా నుంచి రిలీజ్ అయిన ట్రైలర్ పాటలు ఆకట్టుకుంటున్నాయి. ఈసారి శ్రీవిష్ణు హిట్టు కొడతాడని అంతా అనుకుంటున్నారు. ఇక ఈ సినిమాను నిఖిల్ నటిస్తోన్న పాన్ ఇండియా సినిమా స్పై మూవీకి పోటీగా సామజవరగమన రానుంది.జూన్ 29న ప్రపంచ వ్యాప్తంగా సినిమా విడుదల కానుంది. విడుదల తేదీ దగ్గర పడటంతో ప్రమోషన్స్ వేగవంతం చేశారు మేకర్స్. సామాజవరగమన సినిమా కామెడీ డ్రామాగా తెరకెక్కిందని టీజర్ చూస్తే అర్థం అవుతుంది.అయితే తాజా విషయం ఏమిటంటే.. మేకర్స్ ఈ సినిమా కంటెంట్పై చాలా నమ్మకంగా ఉన్నారని తెలుస్తోంది.విడుదల తేదీకి ముందే హైదరాబాద్ ఇతర నగరాల్లో ప్రత్యేక ప్రీమియర్లను ప్లాన్ చేసారని తెలుస్తోంది.

# చత్రపతి సాహు మహారాజ్ 14రివ జయంతి వేడుకలు ...

నంద్యాల జిల్లా పాములపాడు మండల కేంద్రంలో.
ఘనంగా జరుపుకున్న బీఎస్పీ పార్టీ.....



పాములపాడు జూన్ 26 విభారే న్యూస్.సమాజంలో అట్టడుగు వర్గాల అభివృద్ధి అవకాశాల కోసం రిజర్వేషన్లు కల్పించి సామాజిక న్యాయానికి పునాదులు వేసిన మొట్టమొదటి భారత దేశపు చక్రవర్తి రిజర్వేషన్ల పితామహుడు ఛత్రపతి సాహు మహారాజు గారని బహుజన సమాజ్ పార్టీ నందికొట్కూరు అసెంబ్లీ ఇన్చార్జి యల్ స్వాములు అన్నారుఈ సందర్భంగా స్వాములు మాట్లాడుతూ 1902 జులై 26వ తేదీన విద్యా మరియు ప్రభుత్వ ఉద్యోగాలలో వెనుకబడిన తరగతుల వారికి 50% రిజర్వేషన్లు అమలు చేశారని భారత దేశంలో కుల ఆదారిత రిజర్వేషన్లు ప్రసాదించి అమలు చేసినది ఆధునిక భారతదేశంలో సాహు మారారని. అదేవిధంగా భారతదేశ చరిత్రలో ప్రాథమిక విద్య నుండి తక్కువ నిర్బందా మరియు ఉచిత విద్యను అమలు చేసిన మొట్ట మొదటి రాజు అని బాలికల విద్యపై ప్రత్యేక దృష్టి సాధించారని పునర్వివాహానికి చట్టపరమైన గుర్తింపు మరియు బాల్యవివాహాలను నిషేధించారని వారు అన్నారు .కనుక ప్రతి ఒక్కరు చత్రపతి సాహు మహారాజు మరియు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి అడుగుజాడల్లో నడిచి వారి ఆశయాలను కొనసాగించాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో వై ఆర్ డి ఏస్ సేవభారతి నాయకులు షర్ఫుద్దీన్ అలీ మాల మహానాడు జిల్లా నాయకులు అబ్రహం దేవన్న నాగరాజు శివ రాముదు తిరుపాలు తదితరులు పాల్గొన్నారు

## ఆళ్లగడ్డ మార్కెట్ యార్డు లో పసుపు కొనుగోలు కేంద్రం ప్రారంభంఎమ్మెల్యే గంగుల నాని



ఆళ్లగడ్డ ప్రతినిధి జూన్ 26 విభారె న్యూస్:- రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి రైతుల పక్షపాతి అని ఆళ్లగడ్డ శాసనసభ్యులు గంగుల నాని అన్నారు. ఆళ్లగడ్డ మార్కెట్ యార్డులో సోమవారం ఏపీ మార్కుఫెడ్ ఆధ్వర్యంలో పసుపు కొనుగోలు కేంద్రాన్ని విజయ డైరీ డైరెక్టర్ గంగుల విజయ సింహా రెడ్డితో కలిసి ఎమ్మెల్యే గంగుల నాని ప్రారంభించారు. ఈ సందర్భంగా మార్కెట్ యార్డ్ చైర్మన్ గంధం వీర రాఘవరెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి రైతు తాను సాగుచేసిన పంటను తప్పకుండా ఈ క్రాప్ చేయించుకోవాలన్నారు. పసుపు పంటకు క్వింటానికి 6,850 రూపాయల మద్దతు ధరతో ఈరోజు రైతు సాగు చేసిన పసుపు పంట కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి రైతుల కోసం అహర్నిశలు పాటుపడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ నరహరి, ఆళ్లగడ్డ ఎంపీపీ గజ్జల రాఘవేంద్ర రెడ్డి, చాగలమర్రి ఎంపీపీ వీరభద్రుడు, ఆళ్ళగడ్డ మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ గోపవరం నర్సింహా రెడ్డి, కౌన్సిలర్ గొట్లూరు సుధాకర్ రెడ్డి, వైఎస్సార్సీపీ నాయకులు సింగం వెంకటేశ్వర రెడ్డి, పడకండ్ల వైఎస్సార్సీపీ నాయకులు బద్రి సుధాకర్ రెడ్డి, రంగేశ్వర్ రెడ్డి, డైరెక్టర్లు, మార్క్ఫెడ్ అధికారులు రైతులు, అధికారులు పాల్గొన్నారు.

## .ఏపీ మార్క్ ఫెడ్ ఆధ్వర్యంలో పసుపు కొనుగోలు కేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే గంగుల బ్రిజేంద్రారెడ్డి

నంద్యాల మా ప్రతినిధి జూన్ 26 విభారె న్యూస్ :-. ఆళ్లగడ్డ మార్కెట్ యార్డులో ఏపీ మార్కుఫెడ్ అధర్వం లో పసుపు కొనుగోలు కేంద్రాన్ని ఆళ్లగడ్డ శాసన సభ్యులు గంగుల బ్రిజేంద్రా రెడ్డి(నాని),విజయ డైరీ డైరెక్టర్ గంగుల విజయ సింహా రెడ్డి. నంద్యాల జిల్లా మార్క పెడ్ అధికారి నాగరాజు సోమవారం నాడు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత నాలుగేళ్లుగా ఏపీ మార్క్ ఫెడ్ ద్వారా పసుపు. మొక్క జొన్న. శనగలు రైతుల నుండి కొనుగోలు చేశామన్నారు. పసుపు క్వింటాకు 6850 రూపాయల ప్రకారం కొనుగోలు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆళ్లగడ్డ మార్కెట్ యార్డ్ చైర్మన్ రాఘవరెడ్డి ,వైస్ చైర్మన్ నరహరి , ఆళ్లగడ్డ ఎంపీపీ గజ్జల రాఘవేంద్ర రెడ్డి , చాగలమర్రి ఎంపీపీ వీరభద్రుడు ,ఆళ్ళగడ్డ మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ గోపవరం నర్సింహా రెడ్డి , వైఎస్సార్సీపీ నాయకులు సింగం వెంకటేశ్వర రెడ్డి , పడకండ్ల వైఎస్సార్సీపీ నాయకులు బద్రి సుధాకర్ రెడ్డి ,డైరెక్టర్లు,రైతులు,అధికారులు పాల్గొన్నారు.



# యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి





డ్రగ్స్ వ్యతిరేకిస్తూ ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ : చిన్న వయసులో యువత మాదక ద్రవ్యాలకు లోనై జీవితం నాశనం చేసుకోకుండా మాదకద్ర వాళ్లకు దూరంగా ఉండాలని పట్టణ ఎస్సై వెంకట్ రెడ్డి అన్నారు. ఆళ్ళగడ్డ పట్టణంలో ప్రపంచ డ్రగ్స్ వ్యతిరేక దినోత్సవ సందర్భంగా డిఎస్పి వెంకటరామయ్య, ఆళ్లగడ్డ టౌన్ సిఐ రమేష్ బాబు ఆదేశాల మేరకు పట్టణంలో ఉన్న వివిధ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులతో పట్టణ పోలీస్ స్టేషన్ నుండి నాలుగురోడ్డు కూడలి వరకు మాదక ద్రవ్యలు వద్దు - ఉజ్వల భవిష్యత్తు ముద్దు అంటూ ర్యాలీనిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై వెంకటరెడ్డి మాట్లాడుతూ ఇటీవల యువత మాదకద్రవ్యాలకు బానిసలుగా మారుతున్నారుని, అలాంటి వాటికి దూరంగా ఉండాలని సూచించారు. విద్యార్థులు పాఠశాలల్లో కళాశాలలో ఉపాధ్యాయులు చెప్పిన పాఠ్యాంశాలను బుద్ధిగా వినాలన్నారు. తద్వారా పరీక్షల్లో మంచి మార్కులు సాధించి ఇటు తల్లిదండ్రులకు అటు ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకుని రావాలని ఆయన ఆకాంక్షించారు. మాదకద్ర వ్యాలకు లోనై చదువుతోపాటు జీవితాన్ని నాశనం చేసుకోకూడదని అన్నారు. ఈ కార్యక్రమంలో సెబ్ సీఐ చంద్రమని, ప్రవేట్ పాఠశాల నంద్యాల డివిజన్ అధ్యక్షులు అమీర్ భాష,చైతన్య ఎడ్యుకేషనల్ అండ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ వర్ధనచారి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో కనీసం మౌలిక సదుపాయాలు కల్పించాలి

పెండింగ్లో ఉన్న పాఠ్య పుస్తకాలు విడుదల చేయాలి
ఎంఈఓ కు వినతి పీ డీ ఎస్ యూ జిల్లా ఉపాధ్యక్షుడు రమణ



ఓర్వకల్, జూన్ 26విభారె న్యూస్ : ప్రభుత్వ పాఠశాలలో కనీసం మౌలిక సదుపాయాలు కల్పించాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీ డీ ఎస్ యూ) జిల్లా ఉపాధ్యక్షుడు రమణ డిమాండ్ చేశారు.అనంతరం స్థానిక ఓర్వకల్ మండలంలో ఎంఈఓ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా రమణ మాట్లాడుతూ పాఠశాలలు ప్రారంభమై ఇన్ని రోజులు కావస్తున్నా ఇప్పటివరకు పాఠశాలల్లో చదువుతున్నటువంటి విద్యార్థులకు కనీసం మౌలిక సదుపాయాలు కరువైనటువంటి పరిస్థితి అదే విధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి నాడు నేడు పనులు ఎక్కడికక్కడ నిలబడిపోవడం జరిగినది. నాడు నేడు పనులను అవినీతి అక్రమాలపై విచారణ జరపాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా పాఠశాలలు ప్రారంభమై ఎన్ని రోజులు కావస్తున్న విద్యార్థులకు ఇప్పటివరకు పూర్తిస్థాయిలో పాఠ్యపుస్తకాలు అందలేదు. అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న విద్యా కానుక కిట్లు తక్షణమే ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం. అదేవిధంగా పాఠశాలలు ప్రారంభమైన ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా 30 వేల ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయని వాటిని తక్షణమే భక్తి చేయాలని డిమాండ్ చేశారు.లేనిపక్షం లో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం గా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మండల నాయకులు అస్లాం భాష , కార్తీక్, చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు ఇచ్చేంతవరకు పోరాటం ఆగదు ఎస్ఎఫ్ఐ





కర్నూలు, జూన్ 26విభారె న్యూస్ :ఇంటర్ విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు ఇవ్వాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో కెవిఆర్ మరియు టౌన్ మోడల్ కాలేజ్ నుండి కలెక్టరేట్ ఆఫీస్ వరకు ర్యాలీ నిర్వహించి ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది అనంతరం డిఆర్ఓ వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం నగర కార్యదర్శి సాయి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అబ్దుల్లా మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కేజీ నుండి పీజీ దాకా ఉచిత విద్య అందిస్తాననేసి మాట చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత గత మూడు సంవత్సరాల నుండి ఇంటర్మీడియట్ విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు ఇవ్వకుండా పేద బడుగు బలహీన వర్గ విద్యార్థులను చదువులను దూరం చేసే విధంగా ఈ రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తుందని వారు అన్నారు. గత సంవత్సరం రాష్ట్రవ్యాప్తంగా పోరాటం చేసిన సందర్భంగా విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ గారు వచ్చే విద్యా సంవత్సరం కల్లా పాఠాలు అందిస్తామని హామీ ఇచ్చి కళాశాలలు ప్రారంభమై నెల కావస్తున్న ఇంతవరకు పాఠ్యపుష్కాలు ఇవ్వలేదని, ముఖ్యమంత్రి గారు ఏమో నాణ్యమైన విద్య అందిస్తాననేసి ఒకవైపు ప్రచారం చేస్తున్నారని కానీ పాఠ్య పుస్తకాలు ఇవ్వకుండా ఏ రకమైన నాణ్యమైన విద్య అందిస్తారని మేము ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నాం కాబట్టి ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఇంటర్మీడియట్ విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు వెంటనే పంపిణీ చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు అదేవిధంగా రాష్ట్ర వ్యాప్తంగా ఖాళీగా 2500 ఉన్న లెక్చరర్ పోస్టులను భర్తీ చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు లేనియెడల చలో విజయవాడకు పిలుపునిస్తామనేసి వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిటీ అధ్యక్షులు అమర్ మండల కార్యదర్శి అంజి సిటీ ఉపాధ్యక్ష కార్యదర్శులు నరసింహ అబ్బు భాస్కరు మల్లేష్ యోగి తేజ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# యువత మత్తు పదార్థాలు కు బానిస కావద్దుడిఎస్పీ సీతారామయ్య



ఎమ్మిగనూరు, టౌన్ జూన్ 26. విభారె న్యూస్.మత్తు పదార్థాలు కు బానిస కాకుదని ఎమ్మిగనూరు సబ్ డివిజన్ డిఎస్పీ బీ సీతారామయ్య కోరారు.సోమవారం ఎమ్మిగనూరు సెబ్ సీఐ జయరావ్ నాయుడు,ఎమ్మిగనూరు పట్టణ ,గ్రామీణ సిఐ లు మధుసూదన్ రావు, మోహన్ రెడ్డి అధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంతర్జాతీయ మత్తు పదార్థాలు వ్యతిరేక దినోత్సవం ను ఎమ్మిగనూరు లో ఘనంగా నిర్వహించారు. వివిధ కాలేజీలు విద్యార్థులు తో పాటు స్వచ్ఛంద సంస్థ సభ్యులు ,పోలీసులు తో కలిసి వైఎస్అర్ సర్కిల్ నుండి ర్యాలీ చేసి సోమప్ప సర్కిల్ లో మానవహారం చేపట్టారు. మత్తు పదార్థాలు వాడితే కలిగే అనర్థాలు ,నష్టాలు పై డిఎస్పి సీతారామయ్య ప్రజలకు అవగాహన కల్పించారు.డ్రగ్స్ కు దూరంగా ఉంటూ వాటి నిర్మూలనకు సహకరిస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా సీతారామయ్య మాట్లాడుతూ యువత డ్రగ్స్ వాడకం వైపు వెళ్ళరాదు. దీని వల్ల ఆరోగ్య సమస్యలు తో పాటు పోలీస్ కేసులు ఎదుర్కోవల్సి ఉంటుంది. గంజాయి, హెరైన్, కొక్కెన్,ఇతర మత్తు పదార్థాలు వినియోగిస్తే 6 నెలలు నుండి 1 ఏడాది వరకు శిక్ష ఉంటుంది.డ్రగ్స్ అమ్మిన పట్టుబడిన ,నేరాలను ప్రోత్సహించిన 10 నుండి 20 ఏళ్లు జైలు శిక్ష పడుతుంది.ప్రధానంగా యువత డ్రగ్స్ దూరంగా ఉండాలి కోరారు. కార్యక్రమంలో ఎమ్మిగనూరు సెబ్ సీఐ జయరామ్ నాయుడు, ఎమ్మిగనూరు పట్టణ, గ్రామీణ, సిఐ లు మధుసూదన్ రావు, మోహన్ రెడ్డి , పెద్దకడుబురు ఎస్ఐ శ్రీనివాసులు, ప్రజా సంఘాల నాయకులు ముల్లా ఇస్మాయిల్, ఖాదర్ పాల్గొన్నారు.

# కర్నూలు జిల్లా కాంగ్రెస్ సమన్వయ కమిటీ నియామకం

ఎం.సుధాకర్ బాబు,జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు



కర్నూలు, జూన్ 26విభారె న్యూస్ :అఖిల భారత కాంగ్రెస్ కమిటీ సూచన మేరకు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆదేశాల మేరకు కర్నూలు జిల్లా కాంగ్రెస్ నియోజకవర్గ సమన్వయ కమిటీ (కోఆర్డినేషన్ కమిటీ) సభ్యుల వివరాలు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర కాంగ్రెస్ కార్యాలయం నుండి ఆమోదం పొందిన కమిటీ జాబితాను ఎం.సుధాకర్ బాబు ప్రకటించారు.దేశంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడం కోసం అధిష్టానం ప్రతి నియోజకవర్గం నుండి సమన్వయ కమిటీ సభ్యులను నియమించిందని,వీరు నియోజకవర్గంలో కీలకపాత్ర పోషించి కాంగ్రెస్ పార్టీ ఆదేశాల మేరకు ప్రణాళిక ప్రకారం కార్యక్రమాలు చేపట్టి పార్టీ గెలుపునకు కృషి చేయాలని సూచించారు.వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని అత్యధిక స్థానాల్లో గెలిపించి రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే లక్ష్యంగా పని చేయాలని వారికి తెలియచేశారు.

# కేజీబీవీ లో అప్లై చేసిన ప్రతి విద్యార్థికి సీటు కేటాయించాలి.

సమగ్ర శిక్ష అదనపు కోఆర్డినేటర్ వేణుగోపాలను కలిసిన ఆర్విపిఎస్ రాష్ట్ర అధ్యక్షులు రవికుమార్





కర్నూలు,జూన్ 26విభారె న్యూస్ :కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాల్లో అప్లై చేసుకున్న ప్రతి విద్యార్థినికి సీటు కేటాయించాలని రాయలసీమ విద్యార్థి పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు రవికుమార్ సమగ్ర శిక్ష అదనపు కోఆర్డినేటర్ డాక్టర్ వేణుగోపాల్ ను కలిసి వినతి పత్రం సమర్పించారు ఈ సందర్భంగా రాయలసీమ విద్యార్థి పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు రవికుమార్ మాట్లాడుతూ రాయలసీమ ప్రాంతంలో వలసలు ఎక్కువగా ఉండటం మూలాన తల్లిదండ్రులు వలస వెళ్తే పిల్లలను హాస్టల్లో వదిలివెళ్లాలనుకుంటారని అలాంటి పరిస్థితుల్లో కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాల్లో ఆన్లైన్లో నమోదు చేసుకుంటారని అయినా సీట్లు రాకపోవడంతో చాలామంది పేద వర్గాలకు చెందిన విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని విద్యార్థినిలు విద్యకు దూరమవుతున్నారని కావున అప్లై చేసుకున్న విద్యార్థినిలందరికీ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల్లో సీట్లను కేటాయించాలని పేద గ్రామీణ ప్రాంత విద్యార్థినిలకు చదువుకునే అవకాశం కల్పించాలని ఆయన సమగ్ర శిక్ష ఆదనపు కోఆర్డినేటర్ డాక్టర్ వేణుగోపాల్ ను కలిసి విన్నవించారు.ఇందుకు స్పందించిన సమగ్ర శిక్ష అదనపు కోఆర్డినేటర్ డాక్టర్ కే.వేణుగోపాల్ మాట్లాడుతూ తప్పక విషయాన్ని పరిగణలోకి తీసుకుంటామని అయితే ప్రస్తుత సందర్భంలో సమస్యను పై అధికారుల దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో మదాసి మదారి కురువ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు సుంకన్న,రాయలసీమ విద్యార్థి పోరాట సమితి జిల్లా అధ్యక్షులు అశోక్,బురుజుల నాగభూషణం, ఎర్రకోట మల్లప్ప, పందిపాడు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190